DD9 వార్త
తెలుగు దినపత్రిక
శుక్రవారం, జనవరి 23, 2026

## డబుల్ బెడ్ రూం ఇండ్లు లబ్ధిదారులకు కేటాయించాలి

- సెప్టెంబరు నాటికల్లా పనులన్నీ పూర్తి
- హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ శ్రీ వి.పి.గౌతం

12 లో






## కుర్చీ కోసం కుస్తీ!

- చైర్మన్ పీఠం ఎవరిని వరించనుంది?
- వైరాలో హాట్ టాపిక్‌గా మారిన మున్సిపల్ రాజకీయం
- అదృష్టం ఎవరికి.. కాంగ్రెస్ ఆశీస్సులు ఎవరి పై?

10 లో





# ఏజెన్సీలో మరణ మృదంగం

## యమ పాశాలుగా మారిన ఇసుక లారీలు

- సాధారణ వాహనాలకు నో దారి.. ప్రాణాలు హరి హరి
- రోడ్లన్నీ లారీలతో జామ్.. అంబులెన్స్ లైన ఆగిపోవాల్సిందే
- మృత్యుమార్గంగా వెంకటాపురం-భద్రాచలం రహదారి
- మేడారం జాతర తో ములుగు లారీలన్నీ భద్రాచలం వైపు తరలింపు
- ఉన్న లారీలతో వేగలేక చస్తుంటే వందలకొద్దీ పెరిగిన మరలించిన లారీలు
- దుమ్ము ధూళితో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలు
- ఛిద్రమైన రోడ్లు.. చితికిపోతున్న కుటుంబాలు
- ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణం

ఒకప్పుడు ఏజెన్సీ అంటే అందమైన ప్రకృతి,ఆహ్లాదకరం అయిన వాతావరణం రోడ్డు కి ఇరువైపుల పచ్చని చెట్లు చూపరులను ఇట్టే కట్టిపడేసేలా ఉండే వాతావరణం పల్లెటూరి సొంతం అందుకే ఎక్కడ ఎక్కడ నుండో వచ్చి సేదతరే వారు కానీ ఇప్పుడు ఇసుక దోపిడీదారుల కారణంగా పచ్చటి ప్రకృతి కాస్త దుమ్ము అధికంగా పడి రంగు ని మార్చేసుకుంది పువ్వులు ఆకులు పక్షులు కిలకిలలు జాడే లేదు అసలే వెంకటాపురం నుండి మొదలుకుని భద్రాచలం వరకు ఉన్న ఇసుక ర్యాంపు ల వాహనాలనే తట్టుకోలేకుంటే కొత్తగా మేడారం జాతర కారణంగా ములుగు వైపు వెళ్ళవలసిన ఇసుక లారీలను కూడా భద్రాచలం వైపు మరలించడంతో కనీసం రవాణా అవసరం కూడా కష్టంగా మారిపోయింది బస్సులు,కార్లు,ఆటో లకి సైతం రోడ్డు లేక తీవ్ర అవస్థలు ఎదుర్కోవాల్సి వస్తుంది అంబులెన్స్ లు కూడా వెళ్లేందుకు మార్గం దొరకకపోవడంతో ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న పరిస్థితి నెలకొంది. భద్రాచలం, (డిడి9 వార్త)

2 లో

## అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం పెద్దపీట

- అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తాం.
- గోదావరి జిలాలను ములుగు లోని అన్ని ప్రాంతాలకు తరలించడానికి చర్యలు.
- రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క

7 లో

రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాల విషయంలో ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని, ములుగు నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలకు నిధులను మంజూరు చేస్తున్నారని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. డీడీ 9 వార్త, ములుగు బ్యూరో





## మేడారంను సందర్శించిన సీపీఐ నేత నారాయణ

- నారాయణను సత్కరించిన రాష్ట్ర మంత్రి సీతక్క
- సమ్మక్క-సారలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలి
- సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె. నారాయణ

5 లో



## విశాఖలో 'భద్రాద్రి రామయ్య' కల్యాణం రద్దు

- కల్యాణం పేరుతో వసూళ్లకు పాల్పడటమే కారణం
- అనుమతులు రద్దు చేసిన భద్రాచలం ఈవో కే దామోదరావు

10 లో

# ఏజెన్సీలో మరణ మృదంగం





- యమ పాశాలు గా మారిన ఇసుక లారీలు
- సాధారణ వాహనాలకు నో దారి.. ప్రాణాలు హరి హరి
- రోడ్లన్నీ లారీలతో జామ్.. అంబులెన్స్ లైన ఆగిపోవాల్సిందే
- మృత్యుమార్గంగా వెంకటాపురం-భద్రాచలం రహదారి
- మేడారం జాతర తో ములుగు లారీలన్నీ భద్రాచలం వైపు తరలింపు
- ఉన్న లారీలతో వేగలేక చస్తుంటే వందలకొద్దీ పెరిగిన మరలించిన లారీలు
- దుమ్ము ధూళితో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ప్రజలు
- ఛిద్రమైన రోడ్లు.. చితికిపోతున్న కుటుంబాలు
- ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని ప్రయాణం



ఒకప్పుడు ఏజెన్సీ అంటే అందమైన ప్రకృతి,ఆహ్లాదకరం అయిన వాతావరణం రోడ్డు కి ఇరువైపుల పచ్చని చెట్లు చూపరులను ఇట్టే కట్టిపడేసేలా ఉండే వాతావరణం పల్లెటూరి సొంతం అందుకే ఎక్కడ ఎక్కడ నుండో వచ్చి సేదతరే వారు కానీ ఇప్పుడు ఇసుక దోపిడీదారుల కారణంగా పచ్చటి ప్రకృతి కాస్త దుమ్ము అధికంగా పడి రంగు ని మార్చేసుకుంది పువ్వులు ఆకులు పక్షులు కిలకిలలు జాడే లేదు అసలే వెంకటాపురం నుండి మొదలుకుని భద్రాచలం వరకు ఉన్న ఇసుక ర్యాంపు ల వాహనాలనే తట్టుకోలేకుంటే కొత్తగా మేడారం జాతర కారణంగా ములుగు వైపు వెళ్ళవలసిన ఇసుక లారీలను కూడా భద్రాచలం వైపు మరలించడంతో కనీసం రవాణా అవసరం కూడా కష్టంగా మారిపోయింది బస్సులు,కార్లు,ఆటో లకి సైతం రోడ్డు లేక తీవ్ర అవస్థలు ఎదుర్కోవాల్సి వస్తుంది అంబులెన్స్ లు కూడా వెళ్లేందుకు మార్గం దొరకకపోవడంతో ప్రాణాలతో చెలగాటం ఆడుతున్న పరిస్థితి నెలకొంది .





**భద్రాచలం, జనవరి 21 (డిడి9 వార్త) :** ఇసుక రవాణాతో రోడ్లు ప్రజల ఆరోగ్యం తీవ్రంగా దెబ్బతింటున్న నేపథ్యంలో ఇప్పటికీ తిరుగుతున్న వాహనాలు సరిపోవని కొత్త వాహనాలు మరలించడం పై ప్రాంత ప్రజలు తీవ్ర స్థాయిలో మండి పడుతున్నారు. మా ప్రాంతంలో మేము బ్రతకడమే కష్టంగా ఉంది మహా ప్రభో అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఏ తప్పు చెయ్యని మాకు ఏంటి ఈ చిత్రహింస అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి ఇసుక సంపదపై ఉన్న మక్కువ.. ప్రజా ఆరోగ్యంపై కరువైంది. వెంకటాపురం నుంచి భద్రాచలం వరకు ఉన్న ప్రధాన రహదారి ప్రస్తుతం ఇసుక లారీల అరాచకానికి అడ్డాగా మారింది. వందల సంఖ్యలో మితిమీరిన వేగంతో దూసుకెళ్తున్న లారీలు సామాన్య ప్రయాణికులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఈ మార్గం ఇప్పుడు 'మృత్యు మార్గం'గా మారిందని స్థానికులు కన్నీరుమున్నీరవుతున్నారు.ఇసుక లారీల వేగానికి రోడ్డుపై దుమ్ము ధూళితో అనారోగ్యం బారిన పడుతున్న స్థానిక ప్రజలు. దీనివల్ల ద్విచక్ర వాహనదారులు తీవ్ర ప్రమాదాలకు గురవుతున్నారు.కంటిచూపు ఆనక, శ్వాస పీల్చుకోలేక ప్రజలు శ్వాసకోశ వ్యాధుల బారిన పడుతున్నారు. రహదారి పక్కన ఉన్న వ్యాపారస్తులు దుమ్ము కారణంగా తీవ్ర నష్టాలను చవిచూస్తుండగా, పంట పొలాలు ధూళితో నిండిపోయి దిగుబడి తగ్గుతోందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఎట్టపాక నుంచి కన్నాయిగూడెం వరకు రోడ్లు గుంతలమయంగా మారాయి. లక్షల రూపాయలు వెచ్చించి చేసిన మరమ్మతులు కంటితుడుపు చర్యగానే మిగిలాయి. ఆరు నెలలు గడవక ముందే రోడ్లు మళ్లీ పాత స్థితికి చేరుకున్నాయి. ఎన్నికల సమయంలో ఇసుక లారీలను నియంత్రిస్తామని హామీలు గుప్పించిన ఎమ్మెల్యే, ఎంపీలు.. గెలిచిన తర్వాత ఆ ఊసే ఎత్తడం లేదని ప్రజలు మండిపడుతున్నారు.





# మృతుల కుటుంబాలకు సర్పంచ్ పరామర్శ

- 50 కిలోల బియ్యం అందజేత
- మృతుల కుటుంబాలకు ఓదార్పు
- కుటుంబ సభ్యులకు అండగా ఉంటాం
- సర్పంచ్ బొమ్మకంటి వంశావతీ-రమేష్



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

వెంకటా పూర్ మండలం లోని లక్ష్మీదేవిపేట( మర్లగడ్డ)లో ఆనారోగ్యం ఆవుదొడ్డి సాయమ్మ, మృతి చెందగా వారి పార్థివ దేహానికి సర్పంచ్ బొమ్మకంటి వంశవతి రమేష్ పూలమాలవేసి నివాళులర్పించారు. అదే విధంగా ఆవుదొడ్డి సమ్మయ్య రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు. ఇదే గ్రామానికి చెందిన గోస్కుల లచ్చమ్మ, ఇటీవలే మరణించగా వారి కుటుంబానికి 50 కేజి ల బియ్యాన్ని లక్ష్మీదేవిపేట గ్రామ సర్పంచ్ బొమ్మకంటి వంశావతి *రమేష్ * అందించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఉప సర్పంచ్ కొండ తిరుపతి, వార్డ్ మెంబర్ గాజవేని వనిత ధనుంజయ , వార్డు మెంబర్ కడివెండి తిరుపతి, యూత్ మండల అధ్యక్షులు కట్టె కోళ్ళ వెంకటేష్, అలాగే మాజీ సర్పంచ్ గాజర్ల సరోజన, మాజీ ఉపసర్పంచ్ కాసాని శ్రీహరి, గోస్కుల తిరుపతి,నీలరపు క్రాంతి , గజవేని రమేష్, అజ్మీరా రమేష్ , గాజర్ల చరణ్, తదితరులు పాల్గొన్నారు.





# ఆహార నాణ్యతలో తేడా వస్తే వేటు తప్పదు

- హోంగార్డ్ నుండి ఎస్పీ వరకు ఒకే ఆహారం అందించాలి
- ఎస్ పి సుధీర్ రామనాథ్ కేకాన్

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా ఎస్పీ కేకన్ సుధీర్ రామనాథ్ ఐపీఎస్ బందోబస్తు విధుల్లో ఉన్న సిబ్బందికి అందిస్తున్న భోజన ఏర్పాట్లను స్వయంగా పరిశీలించారు. మెస్‌లో భోజన నాణ్యతను పరిశీలించి, అన్ని ర్యాంకుల అధికారులు, సిబ్బంది తో పాటు పారిశుధ్య కార్మికులకు కూడా సమానమైన, నాణ్యమైన ఆహారం అందేలా చూడాలని ఆదేశించారు.

భోజనం పరిశుభ్రత ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలని, ఎలాంటి నిర్లక్ష్యం జరిగినా సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటానని ఎస్పీ స్పష్టం చేశారు. ఎస్పీ స్థాయి అధికారి స్వయంగా తీసుకునే ఆహారమే బందోబస్తు విధుల్లో ఉన్న ప్రతి సిబ్బందికి అందించాలని ఆహార విభాగం ఇన్‌చార్జ్ అధికారులను ఆదేశించారు. బందోబస్తు విధుల్లో ఉన్న సిబ్బంది ఆరోగ్యం, భద్రత అత్యంత ముఖ్యమని పేర్కొంటూ, ఆహార నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ ఉండబోదని ఎస్పీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ పితో పాటు ఓ ఎస్ డి శివమ్ ఉపాధ్యాయ ఐ పి ఎస్ (డి సి పి పదోన్నతి ఎస్ పి స్థాయిలో ) ఏ ఎస్ పి ఏటూరునాగారం మనన్ బట్ ఎస్ బి సి ఐ శంకర్ ఏటూరునాగారం సి ఐ శ్రీనివాస్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మైనారిటీ గురుకులంలో పోస్టర్ ఆవిష్కరణ

- మైనారిటీ గురుకులాలను సద్వినియోగం చేసుకోవాలి
- మైనారిటీ గురుకులాలలో సకల సౌకర్యాలు
- గురుకులం ప్రిన్సిపాల్ పోలీస్ శ్రీలత
- మిసా రాష్ట్ర కార్యదర్శి సర్వర్ అహమ్మద్



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా ములుగు మండలం లోని దేవగిరి పట్టణంలోని మైనారిటీ బాలికల గురుకుల పాఠశాలలో అడ్మిషన్ల కొరకు పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం గురువారం జరిగింది. ప్రిన్సిపాల్ శ్రీలత ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ మైనార్టీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి మొహమ్మద్ సర్వర్ అహ్మద్ మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ గురుకులాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు సకల సౌకర్యాలు ఏర్పాటు చేస్తుందన్నారు .ములుగు జిల్లాలోని గ్రామీణ ప్రాంతాలలో ఉన్నటువంటి ముస్లిం మైనార్టీల విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు ఇట్టి అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. ప్రిన్సిపాల్ శ్రీలత మాట్లాడుతూ పాఠశాలల ఐదవ తరగతిలో ప్రవేశాల కొరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఐదవ తరగతిలో 80 సీట్లకు గాను 51 సీట్లు ముస్లిం మైనారిటీలకు ఐదు సీట్లు క్రిస్టియన్ మైనారిటీలకు ఒక సీటు జైనులకు ఒక సీటు సిక్కులకు ఒక సీటు బౌద్ధులకు ఒక సీటు పార్శీలకు అలాగే బీసీలకు 10 సీట్లు ఎస్సీలకు ఐదు సీట్లు ఎస్టీలకు మూడు సీట్లు ఓసీలకు రెండు సీట్లు ఉంటాయన్నారు. అలాగే 6,7 ,8 తరగతులలో బ్యాక్ లాగ్ ఖాళీలకు ముస్లిం మైనారిటీలు మాత్రమే అర్హులన్నారు. తల్లిదండ్రులు http://tgmreis Telangana.cgg.gov.in అనే వెబ్సైట్ ద్వారా ఫిబ్రవరి 28 వరకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు 93980 19134, 73961 94275, 97019 07575 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని తెలిపారు. కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ మైనార్టీ ఎంప్లాయిస్ సర్వీస్ అసోసియేషన్ ములుగు జిల్లా అధ్యక్షులు ఎండి మక్బూల్ పాషా, ముస్లిం మైనార్టీ డివిజన్ నాయకులు ఎండి హజీ పాషా, ఎస్.కె ముజామిల్ , విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## టీ పి యూ ఎస్,క్యాలెండర్ ని ఆవిష్కరించిన అదనపు కలెక్టర్ అరుణశ్రీ

**డిడి9వార్త / రామగుండం జనవరి 23:**

ఈరోజు స్థానిక రామగుండం మున్సిపల్ కార్యాలయంలో పెద్దపల్లి జిల్లా పద్మశాలి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు కొలిపాక సారయ్య అధ్యక్షతన అడిషనల్ కలెక్టరు (స్థానిక సంస్థలు) జల్ల అరుణశ్రీ, పెద్దపల్లి ఆర్డిఓ మరియు టీ పి యూ ఎస్,రాష్ట్ర కమిటీ ఉపాధ్యక్షులు బొద్దుల గంగయ్య చేతుల మీదుగా తెలంగాణ పద్మశాలి ఉద్యోగుల సంఘం (టీ పి యూ ఎస్ ) క్యాలెండరు 2026ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ అరుణశ్రీ మాట్లాడుతూ, ఉద్యోగులు ఐక్యతగా ఉండి సేవాభావంతో పని చేయాలని అన్నారు. సమాజ సేవలో పద్మశాలి ఉద్యోగులు ముందుండాలి, ఒకరికొకరు పరస్పరం సహకరించుకుని, అవసరాలకు సహాయంచేస్తూ, పేదలకు అండగా ఉండే కార్యక్రమాలు చేస్తూ అందరిమన్నలను పొందాలని పిలుపునిచ్చారు. మొదట అరుణశ్రీ ని కలిసిన సంఘ సభ్యులు సంఘ కార్యక్రమాల గురించి వివరించారు. తదుపరి మార్కండేయుని ఫోటోకు పూలమాల వేసి, నమస్కరించి టిపియుయస్ క్యాలెండరును ఆవిష్కరణ చేసారు.ఈ కార్యక్రమములో జిల్లా ప్రధాన కార్యదర్శి పరికిపండ్ల కోటేశం, కోశాధికారి కొలిపాక నగేష్, ఉపాధ్యక్షులు తాటికొండ శంకర్, తాటికొండ వెంకటేశ్వర్లు, సహాయ కార్యదర్శులు వేముల సతీష్ కుమార్, అనుమాండ్ల రాజశేఖర్, ధర్మపురి శ్రీవాణి, ఆర్గనైజింగ్ సెక్రటరీలు బండి సంతోష్ భార్గవ్, ప్రచార కార్యదర్శి పెండెం సత్యనారాయణలతో పాటు ప్రాథమిక సభ్యులు చింతకింది శ్రీనివాస్, దొంతుల సురేష్, డాక్టర్ ఒల్లాల రామకృష్ణ, కోడూరి రమేష్, దుస్స రవీందర్, గుడిమల్ల సత్యనారాయణ, పాల్గొన్నారు.



## మేడారం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ చంద్రావతిని సన్మానించిన కాంగ్రెస్ మహిళా నాయకులు

**మంగపేట, జనవరి22 డీడీ 9వార్త):**

కమలాపురం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నూతనంగా నియమితులైన మేడారం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ చింత చంద్రావతిని కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకులు గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమెకు శాలువా కప్పి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు చింతా పున్నారావు, మల్లూరు దేవస్థానం డైరెక్టర్ పాయం అనిత, మండల మహిళా అధ్యక్షురాలు శానం నిర్మల, గ్రామ కమిటీ మహిళా అధ్యక్షురాలు మిరియాల శైలజ, గ్రామ కమిటీ ఉపాధ్యక్షురాలు పొలసాని సరళ రాణి, గ్రామ ప్రధాన కార్యదర్శి వడ్ల కొండ భాను, సీనియర్ నాయకులు అజ్మీర రాజు, పడమటింటి శ్రీనివాస్, మహిళా ప్రచార కార్యదర్శి ఊర అనిత, మహిళా నాయకురాలు అది రేణుక, చుంచు మమత, అల్లాడి వైష్ణవి, గోమాసు పద్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, మేడారం సమ్మక్క-సారలమ్మ జాతర అభివృద్ధికి చంద్రావతి సేవలు మరింత ఉపయోగపడాలని ఆకాంక్షిస్తూ ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు.



## వార్డు మెంబర్ యామంకి యుగేందర్ ను సన్మానించిన గోపి రజక

- **గణేష్ టెంపుల్లో ప్రత్యేక పూజలు చేయించిన ముత్యాల నర్సింగరావు**

**జనగామ 22(డిడి 9 వార్త)**

హైదరాబాద్ కాచిగూడ గణేష్ మందిరంలో లక్ష్మీ తాండ రామ చంద్ర గూడెం వార్డు మెంబర్ గా ఎన్నికైన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి కళామండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యామంకి యుగేంధర్ గారిని శాలువాతో సన్మానించిన రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక . వార్డు మెంబర్గా యుగేంధర్ ఎన్నికై మొదటి సారి కాచిగూడ గణేష్ టెంపుల్ కి రావడంతో గుడి చైర్మన్ ముత్యాల నర్సింగరావు గారు వారి పేరుపై అర్చన మరియు ప్రత్యేక పూజ చేయించి శాలువాతో సన్మానించారు.. రెండవ సారి వార్డు మెంబర్ గా ఎన్నికైన యామంకి యుగేంధర్ గారికి పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా గోపి రజక మాట్లాడుతూ తెలంగాణ రజక రిజర్వేషన్ సమితితో 8 సం.లుగా పనిచేస్తూ ఎన్నో కార్యక్రమాలలో పాల్గొంటున్న వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో ఉన్నత పదవులు పొందాలని భగవంతుని కోరుకుంటున్నాం.



## క్రీడలు మనోల్లాసానికి దోహదపడతాయి

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ములుగు జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్ లో గురువారం రోజున 77వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఏర్పాటుచేసిన క్రీడలకు ములుగు జిల్లా విద్యాశాఖ అధికారి ఏ సిద్ధార్థ రెడ్డి, ఏసీజీఈ కె వినోద్ కుమార్ లు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులకు శరీరక దృఢత్వాన్నికి సహాయ పడతాయని అన్నారు. అతిథులు క్రీడాకారులను ఉత్సాహపరుస్తూ వారిలోని క్రీడా స్ఫూర్తిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## వీధి కుక్కలకు వింత రోగం..

- **భయాందోళనలో స్థానికులు.**

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో (బయ్యారం)జనవరి 22:**

బయ్యారం మండలంలోవీధి కుక్కలకు వింత రోగం సోకిందని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. మండల కేంద్రంలో ఏ వీధికి వెళ్లిన కుక్కలకు చర్మం ఊడి, నల్లటి, ఎర్రటి మచ్చలతో దర్శనమిస్తున్నాయి.దద్దుర్లు లేచి దురదతో కుక్కలకు పుండ్లు, నీరు కారడంతో ఈగలు, దోమలు వాలి ఇండ్లలోకి వస్తున్నాయని, కుక్కలకు సోకిన ఎలర్జీ చర్మరోగం మనుషులకు సోకే ప్రమాదం ఉందని ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. మండల కేంద్రంతో పాటు గ్రామాలలో ప్రజలు నిర్వహిస్తున్న విందులు, వినోదాలు, పలు శుభకార్యాల వద్ద కుళ్ళిన మిగులు వ్యర్థలు తిని వ్యాధుల బారినపడుతున్నాయి.అలాగే మండల కేంద్రంలో పారిశుధ్యం శానిటేషన్ పనులు గ్రామ పంచాయతీ అధికారులు పారిశుధ్యం, శానిటేషన్ పై ప్రత్యేక చొరవ చూపాలని, కుక్కలకు పశు వైద్య అధికారుల సూచనలు సలహాలతో నివారణ చర్యలు చేపట్టి ప్రజల ఆరోగ్యం కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# కంకర వేశారే కానీ... తారు వేయడం మరిచారు!

- **రమునాధపల్లి రోడ్డుపై నిత్య ప్రయాణికుల అవస్థలు**

**జనగామ (22డిడి 9 వార్త)**

రమునాధపల్లి మండలంలోని కంచన పల్లి వైపు వెళ్లే ప్రధాన రహదారి ప్రయాణికులకు శాపంగా మారింది. కంకర వేసినప్పటికీ తారు వేయకపోవడంతో రోడ్డు అంతా గుంతలమయంగా తయారైంది. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధ్వాన్న స్థితిలో ఉన్న ఈ రోడ్డుపై రోజూ వందలాది మంది ప్రయాణం చేయాల్సి వస్తోంది. పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు, పనుల నిమిత్తం వెళ్లే ఉద్యోగులు, రైతులు ఈ మార్గాన్నే ఆశ్రయించాల్సి రావడంతో ప్రమాదాల ముప్పు పొంచి ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కంకర రోడ్డుపై వర్షం పడితే బురదగా మారుతోంది. ఎండాకాలంలో దుమ్ము లేచి చూపు కనిపించని పరిస్థితి నెలకొంటోంది. ఇప్పటికే పలువురు జారి పడిన ఘటనలు చోటుచేసుకున్నాయని గ్రామస్థులు చెబుతున్నారు. అయినా సంబంధిత అధికారులు స్పందించకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతోంది. తక్షణమే రోడ్డును పూర్తిస్థాయిలో తారు వేయించి, గుంతలు పూడ్చి శాశ్వత పరిష్కారం చూపాలని స్థానికులు అధికారులను కోరుతున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు



# మేడారానికి హెలిక్యాప్టర్ సేవలు ప్రారంభం

- **హన్మకొండ నుంచి పడిగాపురం వరకు వైమానిక ప్రయాణం**
- **నేటి నుంచే భక్తులకు అందుబాటులో హెలి సర్వీసులు**
- **దేశ, విదేశాల నుంచి వచ్చే భక్తులకు ప్రత్యేక సౌకర్యం**
- **మేడారం సమీపంలో పడిగాపురంలో హెలిప్యాడ్ ఏర్పాటు**
- **హెలిక్యాప్టర్లో మేడారం మీద రెండు రౌండ్లు**
- **6–7 నిమిషాల హెలి రైడ్కు రూ. 4,800 టికెట్**
- **హన్మకొండ నుంచి నేరుగా మేడారానికి రూ. 35,999**
- **ఉదయం 8 నుంచి సాయంత్రం 5:20 వరకు సేవలు**
- **ఈ నెల 31 వరకు హెలిక్యాప్టర్ సర్వీసులు**




- **హెలిక్యాప్టర్ ప్రయాణానికి భక్తుల్లో భారీ ఆసక్తి**
- **జాతరకు మరింత ఆకర్షణగా మారిన వైమానిక సేవలు**

**ఏటూరునాగారం క్రైమ్,జనవరి 22 (డిడి9 వార్త ):**

మేడారం సమ్మక్క-సారలమ్మ మహా జాతరకు వచ్చే భక్తులకు ప్రభుత్వం ప్రత్యేకంగా హెలిక్యాప్టర్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చింది. నేటి నుంచి ఈ వైమానిక సేవలు ప్రారంభమయ్యాయి. దేశ, విదేశాలు, అలాగే పొరుగురాష్ట్రాల నుంచి మేడారం దర్శనానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం ఈ ఏర్పాట్లు చేసినట్లు అధికారులు తెలిపారు.

**హన్మకొండ – ములుగు – పడిగాపురం రూట్**

హన్మకొండ నుంచి ములుగు మీదుగా, మేడారం సమీపంలోని పడిగాపురం వరకు హెలిక్యాప్టర్ సర్వీసులు నడపనున్నారు. పడిగాపురం వద్ద ప్రత్యేకంగా హెలిప్యాడ్ను పొలాల్లో ఏర్పాటు చేశారు. అక్కడి నుంచి భక్తులు హెలిక్యాప్టర్లో గగనతలంలో ఎగురుతూ మేడారం ప్రాంతాన్నిరెండు రౌండ్లు చుట్టి దర్శనం పొందే అవకాశం కల్పిస్తున్నారు.

టికెట్ ధరలు, సమయాలు పడిగాపురం నుంచి హెలిక్యాప్టర్ రైడ్కు,వ్యక్తికి 6 నుంచి 7 నిమిషాలు టికెట్ ధర రూ. 4,800 హన్మకొండ నుంచి నేరుగా మేడారం వరకు ప్రయాణం చేస్తే టికెట్ ధర రూ. 35,999 ఈ సేవలు ఈ నెల 31 వరకు అందుబాటులో ఉంటాయని అధికారులు తెలిపారు. ప్రతిరోజూ ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5:20 గంటల వరకు హెలిక్యాప్టర్ సర్వీసులు నడుస్తాయి.

**హెలిక్యాప్టర్ ప్రయాణంలో ఆసక్తి ఉన్న భక్తులు**

- హన్మకొండ హెలిప్యాడ్,
- ములుగు,
- లేదా పడిగాపురం హెలిప్యాడ్ వద్ద అందుబాటులో ఉండాలని అధికారులు సూచించారు.

మేడారం జాతర సందర్భంగా హెలిక్యాప్టర్లో ప్రయాణించి అమ్మవార్ల దర్శనం చేసుకోవాలనే ఆసక్తితో భక్తులు పెద్ద సంఖ్యలో ముందుకు వస్తున్నారు. ఈ వైమానిక సేవలు జాతరకు మరింత ఆకర్షణగా మారుతున్నాయి.

# రోడ్డు భద్రతే లక్ష్యం సురక్షిత సమాజమే మన గమ్యం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**అశ్వరావుపేట:( డిడి9 వార్త)**

తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం 2026 కార్యక్రమాల నేపథ్యంలో ఈ నెల 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు ఇందులో భాగంగా ఈరోజు అశ్వారావుపేట ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు

ఈ కార్యక్రమంలో పాల్గొన్న డీఎస్పీ R. సతీష్ కుమార్ సీఐ నాగరాజు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నిర్మల దమ్మపేట మరియు అశ్వారావుపేట ఎస్సైలు సాయి కిషోర్ రెడ్డి , యయాతి రాజు అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ విజయ్ , కళాశాల ప్రిన్సిపాల్ జై హేమంత్ కుమార్ తమ తమ పరిధిలోని అంశాలపై మాట్లాడారు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని తెలిపారు అనంతరం గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు మాట్లాడుతూ రోడ్డు భద్రత అనేది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి వ్యక్తిగత బాధ్యతని పేర్కొన్నారు ముఖ్యంగా 18 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన వారు డ్రైవింగ్ లైసెన్స్ లేనివారు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని అనుకోని సంఘటనల వల్ల యువత భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టే అవకాశముందని స్పష్టం చేశారు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ వినియోగించాల్సిన అవసరం ఉందని తెలిపారు మద్యం సేవించి వాహనాలు నడపడం అధిక వేగంతో ప్రయాణించడం రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలని పేర్కొంటూ చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతకంగా మారవచ్చని హెచ్చరించారు

తల్లిదండ్రులు తమ పిల్లలు లైసెన్స్ లేకుండా వాహనాలు నడపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని యువత రోడ్డు నిబంధనలను గౌరవిస్తూ బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు రోడ్డు ప్రమాదాల్లో ప్రాణనష్టం కుటుంబాలకు తీరని దుఃఖాన్ని మిగులుస్తుందని ముందస్తు జాగ్రత్తలతో ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం తరఫున గ్రామీణ ప్రాంత ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించి తమ ప్రాణ భద్రతతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలన్నారు

# విద్యావ్యవస్థను భ్రష్టు పట్టిస్తున్న పాలకులు

- దేశ సమగ్రతపై, విద్యారంగ సమస్యలపై సమరశీల ఉద్యమాలు
- ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ ఎ స్టాలిన్
- అట్టహాసంగా ఏఐఎస్ఎఫ్ ములుగు జిల్లా 2వ మహాసభలు



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
ఏ సమాజానికైనా అవసరమైన సామాజిక, ఆర్థిక, రాజకీయ, నైతిక, వైజ్ఞానిక, మానవీయ విలువలు ఇచ్చే సాధన విద్యాని, ఆ విద్యనే నేటి పాలకులు భ్రష్టుపట్టుస్తున్నారని, సమస్యల సుడిగుండంలో, సకల సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న విద్యారంగాన్ని కాపాడలేని నిస్సహాయక స్థితిలో పాలక వర్గాలున్నాయని, దేశ సమగ్రతపై, విద్యారంగ సమస్యలపై సమరశీల ఉద్యమాలు నిర్వహిస్తున్న సంఘం ఏఐఎస్ఎఫ్ అని ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ ఎ స్టాలిన్ అన్నారు. గురువారం ములుగు జిల్లా కేంద్రంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా 2వ మహాసభలు అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. ముందుగా ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణం నుండి డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ వరకు విద్యార్థుల భారీ ప్రదర్శన నిర్వహించడం జరిగింది. మహాసభ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఏఐఎస్ఎఫ్ శ్వేతారుణా పతకాన్ని ముఖ్య అతిథిగా హాజరైనా ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు ఎన్ ఎ స్టాలిన్ ఆవిష్కరించారు. అనంతరం నారా దిలీప్, అనుముల రాజ్ కుమార్ ల అధ్యక్ష వర్గంగా జరిగిన ప్రతినిధుల మహాసభలో ఎన్ ఎ స్టాలిన్ పాల్గొని మాట్లాడుతూ భారత దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం కావాలని, దేశ స్వాతంత్ర్యమే లక్ష్యంగా దేశ స్వాతంత్ర్యం మా జన్మహక్కు అని 1936 ఆగస్టు 12న ఉత్తరప్రదేశ్ లోని లక్నోలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) ఆవిర్భావించి 90 సంవత్సరాలుగా దేశ సమగ్రతపై, ప్రభుత్వ విద్య పరిరక్షణకై, విద్యారంగ సమస్యలపై సమరశీల ఉద్యమాలు నిర్వహిస్తున్న సంఘం ఏఐఎస్ఎఫ్ అని, అలాంటి ఏఐఎస్ఎఫ్ పనిచేస్తుందుకు గర్వపడాలని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించకుండా కొత్త సమస్యలను సృష్టిస్తూ భ్రష్టు పట్టుస్తున్నారని దుయ్యబట్టారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించడంలో పాలక వర్గాలకు ఎలాంటి చిత్తశుద్ధి లేదనే విషయం వారి పాలనలోనే అర్థం అవుతుందని అన్నారు. ప్రభుత్వ విద్యను పూర్తిగా నిర్వీర్యం చేసి పేద, మధ్య తరగతి వర్గాలకు విద్యను పూర్తిగా దూరం చేసే కుట్ర అమలు చేస్తున్నారని దానిలో కేంద్రంలో నూతన జాతీయ విద్యావిధానం2020 పేరుతో విద్య కార్పొరేటికరణ, విద్య కేంద్రీకరణ, కాషాయికరణ చేయాలని చూస్తుందని, విద్యారంగంలో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులకు కేంద్ర ప్రభుత్వం స్వాగతం పలుకుతోందని, పాలకులు ప్రపంచ బ్యాంక్ సలహాలపై ఆధారపడి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 'ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యం' అనే పద్ధతిలో విద్యావ్యాపారానికి పచ్చ జెండా ఊపయాని అన్నారు. ములుగు జిల్లాలో ఉన్న గిరిజన యూనివర్సిటీకి నిధుల కేటాయింపులు పూర్తిస్థాయిలో జరగలేదని ఆరోపించారు. రాష్ట్రంలో అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ, విద్యాశాఖ మంత్రిని కూడా నియమించలేని దుస్థితి ఏర్పడిందని అన్నారు. జూనియర్ కళాశాలలలో అమలు కానీ మధ్యాహ్న భోజన పథకమని, సమస్యల సుడిగుండంలో ప్రభుత్వ హాస్టళ్లు ఉన్నాయని అన్నారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రియాంబర్స్ మెంట్ 9,300 కోట్ల రూపాయలు బకాయిల విడుదల విషయంలో, బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ విద్యార్థులకు బకాయిలు చెల్లించకుండా ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా లక్షలాది మంది విద్యార్థులు తీవ్ర మానసిక వేదనకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిధులు విడుదలపై ఉప ముఖ్యమంత్రి ఇచ్చిన హామీకి కూడా గ్యారంటీ లేకపోవడం విద్యారంగంపై ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిదర్శనమని అన్నారు. రాష్ట్ర సర్కారు పెండింగ్ ఫీజులు చెల్లింపులు చెయ్యకపోతే విద్యార్థుల చదువులు కొనసాగేదెలా అని ప్రశ్నించారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి బకాయిలో ఉన్న ఫీజులను అన్నింటినీ విడుదల చేసి విద్యార్థి లోకాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సోతుకు ప్రవీణ్, జిల్లా కార్యదర్శి కుమ్మరి సాగర్, నాయకులు నేరాళ్ళ జోసెఫ్, నారా దిలీప్, అనుముల రాజ్ కుమార్, దుర్గం శివకుమార్, కుమ్మరి రంజిత్, కొండగోర్ల సాయి కుమార్, చెన్నూరి రామ్ చరణ్, జాడి మహేష్, సునర్కని రణధీర్, చీల దేవేందర్, బోడ సాయి, కృష్ణ, రమ్య, సౌజన్య, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# మేడారంను సందర్శించిన సీపీఐ నేత నారాయణ

- నారాయణను సత్కరించిన రాష్ట్ర మంత్రి సీతక్క
- సమ్మక్క- సారలమ్మ స్ఫూర్తితో ముందుకు సాగాలి
- సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె. నారాయణ

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
సీపీఐ జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ డాక్టర్ కె. నారాయణ గురువారం మేడారం సమ్మక్కసారలమ్మ జాతరను సందర్శించారు. ఇటీవల ఖమ్మంలో జరిగిన సీపీఐ శతవసంతాల బహిరంగ సభ, పార్టీ జాతీయ కార్యవర్గ, కౌన్సిల్ సమావేశాలలో పాల్గొన్న అనంతరం నారాయణ పార్టీ నాయకులతో కలసి మేడారం సందర్శించారు. తొలుత ములుగు జిల్లా కేంద్రంలో డాక్టర్ కె. నారాయణ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి సీతక్కను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క నారాయణను శాలువాతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం తాడ్వాయి మండలం లోని మేడారాన్ని నారాయణ సందర్శించి లక్షలాది మంది దర్శించుకునే జాతర ప్రాంతాన్ని పరిశీలించారు. ఇటీవల రాష్ట్రప్రభుత్వం చేపట్టిన జాతర పునరుద్ధరణ పనులను పరిశీలించి, భక్తులకు అందుతున్న సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డాక్టర్ కె నారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రూ. 251 కోట్లు ఖర్చు చేసి జాతర పునరుద్ధరణ పనులు చేపట్టడం హర్షణీయమని అన్నారు. జాతరకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు అందించాలని సూచించారు. ఆసియా ఖండంలోనే అతి పెద్ద గిరిజన జాతర అయిన మేడారంకు కేంద్ర ప్రభుత్వం ఏమాత్రం నిధులను కేటాయించక పోవడం సరికాదని అన్నారు. తెలంగాణలో జరుగుతున్న జాతర పట్ల వివక్ష కేంద్రానికి సరికాదని సూచించారు. సమ్మక్కసారలమ్మ లు స్వేచ్ఛా, సమానత్వం కోసం, శాంతి, ఐకమత్యం కోసం పోరాడిన వీరవనితలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కళ్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి. విజయ సారధి,రాష్ట్ర సమితి సభ్యులు పంజాల రమేష్, ములుగు జిల్లా సహాయ కార్యదర్శి జంపాల రవీందర్, నాయకులు, యండి అంజద్ పాష, బండి నర్సయ్య, ఇంజం కొమురయ్య, చిక్కుల వెంకటేష్, పాత్రికేయులు పాల్గొన్నారు.







# అంగన్వాడి భవనానికి స్థలం కేటాయించండి

**భూపాలపల్లి జనవరి 22**
**(డిడి 9 వార్త )**
భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం మద్దులపల్లి లో అంగన్వాడీ భవన నిర్మాణానికి ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని సర్పంచ్ సరిత మంత్రి సీతక్కను కోరారు. గురువారం నాడు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో మంత్రి సీతక్క పర్యటన సందర్భంగా సర్పంచ్ల శిక్షణ కేంద్రం వద్ద సర్పంచ్ సరిత మంత్రి సీతక్కను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి వినతిపత్రం అందజేశారు. మద్దులపల్లి గ్రామానికి అంగన్వాడి కేంద్రం మంజూరైందని, స్థలం లేకపోవడంతో భవన నిర్మాణం జరగడం లేదని మంత్రికి వివరించారు, అంగన్వాడి కేంద్ర భవనం నిర్మాణానికి అవసరమైన ప్రభుత్వ స్థలాన్ని కేటాయించాలని కోరగా, మంత్రి సానుకూలంగా స్పందించారు. మంత్రి వెంట భూపాలపల్లి శాసన సభ్యుడు సత్యనారాయణ రావు, గ్రంధాలయ సంస్థ జిల్లా చైర్మన్ కోట రాజబాబు ఉన్నారు.



# స్వయం సహాయక సంఘాలకు ఇందిరమ్మ చీరలు, వడ్డీ లేని రుణాల చెక్కులు పంపిణీ

- రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క.

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**
ములుగు జిల్లా కేంద్రంలోని ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన మహిళ స్వయం సహాయక సంఘాల సమావేశంలో ముఖ్య అతిథిగా రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క పాల్గొని మహిళలకు వడ్డీలేని రుణాలు చెక్కులు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర మహిళల కోసం ప్రత్యేకంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని మహిళా సంఘాలకు వడ్డీ రుణాలను అందిస్తున్నామని రాష్ట్రంలోని మహిళల కోసం ఉచిత బస్సు సౌకర్యం కల్పించినందుకు పని చేసుకునే మహిళలు చాలా సంతోషంగా ఉన్నారని, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల ఉచిత కరెంట్ పథకాల వల్ల మహిళామణులు ఎంతో ఆనందంగా ఉన్నారని ప్రతి ఒక్కరూ మహిళా సంఘాల్లో చేరాలని ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీ సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ భానోత్ రవిచందర్, ములుగు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కల్యాణి, మున్సిపాలిటీ కమిషనర్ జనగాం సంపత్, ఆత్మ కమిటీ చైర్మన్ కొండం రవీందర్ రెడ్డి, జిల్లా అధికారులు, మహిళా సంఘాల నాయకులు మహిళలు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యంఎమ్మెల్యే



**డిడి9వార్త / రామగుండం జనవరి 23:**

గోదావరిఖని: సింగరేణి ఏరియా హాస్పటల్‌లో ఏర్పాటు చేస్తున్న క్యాథ్ ల్యాబ్ సెంటర్ పనులను గురువారం రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ జీఎం లలిత్ కుమార్ తో కలిసి పరిశీలించారు. పనుల పురోగతిని అడిగి తెలుసుకుని, నాణ్యతతో పాటు వేగంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ, క్యాథ్ ల్యాబ్ ప్రారంభమైతే రామగుండం పరిసర ప్రాంతాల ప్రజలు గుండె సంబంధిత చికిత్సల కోసం కరీంనగర్, హైదరాబాద్‌కు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇక్కడే మెరుగైన వైద్యం పొందవచ్చని తెలిపారు. అలాగే అత్యవసర పరిస్థితుల్లో అంబులెన్స్ రాకపోకలకు సౌలభ్యంగా ఉండేలా హాస్పటల్‌కు రెండు ప్రవేశ మార్గాలు ఉండాలని సూచించారు.ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అందుకు అనుగుణంగా మౌలిక సదుపాయాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు.




## ట్రాఫిక్ రూల్స్ ను తప్పకుండా పాటించాలి: ఎం వి ఐ

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో జనవరి 22:**

రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని మహబూబాబాద్ పట్టణంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ పిల్లలకు రోడ్ సేఫ్టీ భద్రత ట్రాఫిక్ నియమాలు పాటించవలసిన జాగ్రత్తలపై జిల్లా రవాణా శాఖ అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ట్రాఫిక్ నిబంధనలు పక్కాగా పాటించడం, జీబ్రా క్రాసింగ్ లను వినియోగించడం, ట్రాఫిక్ సిగ్నల్ అనుసరించడం, వాహనాలను ఓవర్టేక్ చేయడం, రోడ్డు ప్రమాదాల నివారణకు పక్కాగా పాటించవలసిన అంశాలు సీట్ బెల్ట్, హెల్మెట్ ధరించడం, మద్యం సేవించి వాహనాలు నడపడం, అధిక దూరం ప్రయాణించినప్పుడు విశ్రాంతి తీసుకోవడం, శీతాకాలం వర్షాకాలం లలో రోడ్డుపై ప్రయాణించే సమయాలలో తీసుకోవలసిన జాగ్రత్తలు, తదితర అంశాలపై పిల్లలకు అర్థమయ్యే రీతిలో అవగాహన కల్పించారు, జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు,తేదీ జనవరి 1 నుండి 31 వరకు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.ప్రతీ ఒక్కరు బాధ్యతయూతంగా ట్రాఫిక్ రూల్స్ పాటించాలని మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్స్ ఎం.సాయి చరణ్, వెంకట్ రెడ్డి అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ తదితరులు పాల్గొన్నారు.







## రోడ్డు భద్రతే లక్ష్యం సురక్షిత సమాజమే మన గమ్యం ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

**అశ్వరావుపేట:( డిడి9 వార్త)**

తెలంగాణ ప్రభుత్వం నిర్వహిస్తున్న జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం 2026 కార్యక్రమాల నేపథ్యంలో ఈ నెల 1వ తేదీ నుంచి 31వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు ఇందులో భాగంగా ఈరోజు అశ్వారావుపేట ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డీఎస్పీ R. సతీష్ కుమార్ సీఐ నాగరాజు మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ నిర్మల దమ్మపేట మరియు అశ్వారావుపేట ఎస్సైలు సాయి కిషోర్ రెడ్డి , యయాతి రాజు అశ్వారావుపేట ప్రభుత్వ ఆసుపత్రి డాక్టర్ విజయ్ , కళాశాల ప్రిన్సిపాల్ జై హేమంత్ కుమార్ తమ తమ పరిధిలోని అంశాలపై మాట్లాడారు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రజల భాగస్వామ్యం ఎంతో అవసరమని తెలిపారు అనంతరం గౌరవ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ గారు మాట్లాడుతూ రోడ్డు భద్రత అనేది ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాకుండా ప్రతి పౌరుడి వ్యక్తిగత బాధ్యతని పేర్కొన్నారు ముఖ్యంగా 18 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన వారు డ్రైవింగ్ లైసెన్స్ లేనివారు వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని అనుకోని సంఘటనల వల్ల యువత భవిష్యత్తును ప్రమాదంలోకి నెట్టే అవకాశముందని స్పష్టం చేశారు ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ వినియోగించాల్సిన అవసరం ఉందని తెలిపారు మద్యం సేవించి వాహనాలు నడపడం అధిక వేగంతో ప్రయాణించడం రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణాలని పేర్కొంటూ చిన్న నిర్లక్ష్యం కూడా ప్రాణాంతకంగా మారవచ్చని హెచ్చరించారు తల్లిదండ్రులు తమ పిల్లలు లైసెన్స్ లేకుండా వాహనాలు నడపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని యువత రోడ్డు నిబంధనలను గౌరవిస్తూ బాధ్యతాయుత పౌరులుగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు రోడ్డు ప్రమాదాల్లో ప్రాణనష్టం కుటుంబాలకు తీరని దుఃఖాన్ని మిగులుస్తుందని ముందస్తు జాగ్రత్తలతో ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం తరపున గ్రామీణ ప్రాంత ప్రజలకు విజ్ఞప్తి చేస్తూ ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు పాటించి తమ ప్రాణ భద్రతతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడాలన్నారు

## కెసిఆర్ సంక్షేమ పథకాలను నిర్వీర్యం చేయడం దారుణం

- **ములుగు జిల్లా టిఆర్ఎస్ పార్టీ మహిళా సీనియర్ నాయకురాలు పూర్రి స్వరూప**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూపొందించిన ప్రజా సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వము నిర్వీర్యం చేసిందని టిఆర్ఎస్ ములుగు జిల్లా నాయకురాలు స్వరూప అన్నారు. రైతుబంధు వంటి కీలక పథకాన్ని రాజకీయ లెక్కలతో నిలిపివేయడం రైతాంగంపై చేసిన ద్రోహం.

**మేము స్పష్టంగా డిమాండ్ చేస్తున్నాం**

—

ఆగిపోయిన రైతుబంధు పథకంపై సెట్ విచారణ జరగాలి రైతుబంధు నిధులు ఎందుకు ఆగిపోయాయి? ఎవరి నిర్లక్ష్యం వల్ల రైతులు ఇబ్బంది పడుతున్నారు?

**నిధులు మళ్లింపు జరిగిందా?**

రాజకీయ నిర్ణయాల వల్ల రైతులకు నష్టం జరుగుతుందా?

అలాగే, కేసీఆర్ ప్రవేశపెట్టిన అన్ని సంక్షేమ పథకాలపై కూడా సెట్ విచారణ జరగాలి

రైతుబంధు
రైతు బీమా
దళిత బంధు
ఆరోగ్యశ్రీ
షాదీ ముబారక్
కళ్యాణ లక్ష్మి
మిషన్ భగీరథ
మిషన్ కాకతీయ
డబుల్ బెడ్‌రూమ్
24 గంటల ఉచిత విద్యుత్
ఇతర సంక్షేమ పథకాలన్నీ

ఈ పథకాలు నిజంగా ప్రజలకు పూర్తి స్థాయిలో అందాయా?

లేదా మధ్యలో దోపిడీ జరిగిందా?

నిధులు దారి మళ్లాయా?

లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరిగాయా?

ఇవన్నీ ప్రజలకు నిజాలు తెలియాలంటే

సెట్ విచారణ తప్పనిసరి
ఇది రాజకీయ కక్ష కాదు...
ఇది రైతుల కోసం...
ఇది ప్రజల హక్కుల కోసం...
ఇది తెలంగాణ భవిష్యత్తు కోసం...
రైతు నష్టపోతే - రాష్ట్రం నష్టపోతుంది
రైతు బతికితే - తెలంగాణ బతుకుతుంది కాబట్టి, రైతుబంధు ఆగిపోయిన అంశంపై సెట్ విచారణ జరగాలి కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన అన్ని సంక్షేమ పథకాలపై సెట్ విచారణ జరగాలి ప్రజలకు నిజాలు బయటకు రావాలి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి



## మండలం మంచి నాయకున్ని కోల్పోయింది

- **-మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్**

**డిడి9 వార్త జనవరి22 ఖమ్మం బ్యూరో(-కారేపల్లి):**

మండలం మంచి నాయకుడిని కోల్పోయిందని వైరా మాజీ ఎమ్మెల్యే లావుడియా రాములు నాయక్ అన్నారు. గురువారం గాదెపాడు గ్రామానికి చెందిన సీనియర్ నాయకులు దాచేపల్లి కృష్ణారెడ్డి అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకున్న వైరా మాజీ శాసనసభ్యులు లావుడియా రాములు నాయక్ వారి ఇంటి వద్దకు వెళ్లి పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. మాజీ ఎమ్మెల్యే వెంట మాజీ ఆత్మ కమిటీ ఛైర్మన్ ముత్యాల సత్యనారాయణ, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సొసైటీ వైస్ చైర్మన్ మంగీలాల్, మాజీ ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న, గుగులోత్ సురేష్ తదితర స్థానిక నాయకులు నివాళులర్పించి వారిలో ఉన్నారు. అనంతరం గాదెపాడు సర్పంచ్ భూక్యా రంజీత్ ఇంటి వద్ద తేనెటి విందు స్వీకరించారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ భూక్యా సోనిజామ్లా, రామూర్తి, సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు భూక్య రంగారావు లు పాల్గొన్నారు.



# అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజా ప్రభుత్వం పెద్దపీట

- అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తాం.
- గోదావరి జిలాలను ములుగు లోని అన్ని ప్రాంతాలకు తరలించడానికి చర్యలు.
- రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క.



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాల విషయంలో ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నదని, ములుగు నియోజకవర్గం లో అభివృద్ధి కార్యక్రమాలకు నిధులను మంజూరు చేస్తున్నారని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు.

గురువారం ములుగు మండలం లోని జీవాంతరావు పల్లి లో 20 లక్షల తో నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని, ఇందిరమ్మ ఇల్లు, 5 లక్షల తో నిర్మించిన హనుమాన్ టెంపుల్ ప్రహరీ గోడ, 3 కోట్ల 50 లక్షల తో నిర్మించిన పి డబ్ల్యూ డి ములుగు నుండి గణేష్ పల్లి వయా జీవాంతరావు పల్లి వరకు డబుల్ లైన్ రోడ్డు డివైడర్ సెంట్రల్ లైటింగ్ లను రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి గ్రామీణ నీటి సరఫరా మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రవి చందర్, ఆత్మ కమిటీ చైర్మన్ రవీందర్ రెడ్డి లతో కలసి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి సీతక్క మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో తాను ఎమ్మెల్యేగా కొనసాగినప్పటికీ ఒక్క రూపాయి కేటాయించక పోవడంతో ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్ట లేకపోయానని, నేడు ప్రజా ప్రభుత్వంలో మంత్రిగా కొనసాగుతూ అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని వివరించారు. జిల్లాలో అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేసే బాధ్యత తనదని, ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణాలను త్వరితగతిన పూర్తి చేసుకోవాలి తెలిపారు. ములుగు నియోజకవర్గంలో సమ్మక్క సారక్క బ్యారేజీ, దేవాదుల ప్రాజెక్టు నిర్మించినప్పటికీ అప్పటి పాలకులు వారి వారి ప్రాంతాలకు గోదావరి జలాలను పోయాఅని, నేడు గోదావరి జలాలను నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలకు తరలించి రెండు పంటలు పండే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. దీనిలో భాగంగా మేడారంలో జరిగిన క్యాబినెట్ సమావేశంలో 143 కోట్ల రూపాయలతో లిఫ్ట్ ఏర్పాటు చేసి ములుగు మండలం లోని అన్ని ప్రాంతాలకు నీటిని తరలించే విధంగా ఆమోదం తెలుపడం జరిగిందని, రామప్ప నుండి లక్నవరం సరస్సుకు గోదావరి జిల్లాల తరలించడానికి 35 కోట్లు విడుదల అయ్యాయని అన్నారు. మేడారం చేరుకోవడానికి పర్యాటకులు ప్రస్తుతం జంగాలపల్లి మీదుగా రామప్ప చేరుకుంటున్నారని, పర్యాటకులు భక్తులు చుట్టూ తిరిగి వెళ్లకుండా ములుగు నుండి ఇదే రహదారి గుండా రామప్ప వెళ్లడానికి రోడ్డు ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. రామప్ప సరస్సులో 13 కోట్ల రూపాయలతో ఐలాండ్ నిర్మించి శివుడి విగ్రహాన్ని ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు ఆర్థికంగా ఎదగడానికి మేడారం మహా జాతరను పురస్కరించుకొని మహిళా సంఘాలకు చెందిన 560 మందికి ఆర్థిక సహాయం చేసి వివిధ వ్యాపారాలు కొనసాగించడానికి అవకాశం కల్పించామని, వెనుకబడిన ములుగు ప్రాంతాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నానని వివరించారు. నాయకుడు అనే ప్రతి వ్యక్తి గెలిచిన ఓటమి చెందిన ప్రజల మధ్య ఉండాలని అన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంపత్ రావు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, ఆత్మ చైర్మన్ రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు

**భూపాలపల్లి జనవరి 22 ( డిడి 9 వార్త )**

పోలీసులు విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ సిరిశెట్టి సంకీర్త్ ఆధ్వర్యంలో గురువారం నాడు జిల్లా స్థాయి నెలవారీ నేర సమీక్ష సమావేశం నిర్వహించారు . ఈ సమావేశంలో భాగంగా జిల్లాలో నేర నియంత్రణ, శాంతి-భద్రతల పరిరక్షణ, ప్రజలకు అందించిన సేవలపై సమీక్ష నిర్వహించగా, పోలీస్ అధికారులు, సిబ్బంది కనబరిచిన పనితీరును ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రతి కేసులో నాణ్యమైన, బాధ్యతాయుత మైన దర్యాప్తు జరగడం వల్లనే బాధితులకు న్యాయం చేకూరుతుందని, నేరస్తులకు తప్పనిసరిగా శిక్ష పడేలా అధికారులు సమర్థవంతంగా పని చేశారని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో రాబోయే సంవత్సరంలో కూడా ప్రజలకు మరింత మెరుగైన, వేగవంతమైన పోలీస్ సేవలు అందించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న కేసులపై ప్రత్యేక దృష్టి సారించి, ఎలాంటి జాప్యం లేకుండా విచారణ పూర్తిచేయాలని, విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పెట్రోలింగ్, బ్లూ కోల్ట్స్ వాహనాల ద్వారా విజిబుల్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేయాలని, అధికారులు ఎప్పటికప్పుడు ప్రజలకు



అందుబాటులో ఉండాలని ఆదేశించారు. గంజాయి అక్రమ రవాణా, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలు నిరంతరం పనిచేసేలా పర్యవేక్షణ చేయాలని, దొంగతనాల కేసుల్లో ఆధునిక సాంకేతికతను సమర్థవంతంగా వినియోగించి సొత్తు రికవరీ చేయాలని సూచించారు.సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేలా కార్యక్రమాలు నిర్వహించాలని, రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలను గుర్తించి తగిన ప్రమాద నివారణ చర్యలు చేపట్టాలని తెలిపారు. మండల కేంద్రాల్లో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ట్రాఫిక్ పోలీసింగ్‌ను కఠినంగా అమలు చేయాలని, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ నరేష్‌కుమార్, డీఎస్పీ సంపత్ రావు, కాటారం డీఎస్పీ సూర్యనారాయణ, సిఐలు , ఎస్సైలు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడపవద్దు: సీఐ రవీందర్

**డిడి 9 వార్త మహబూబాబాద్ జిల్లా బ్యూరో (బయ్యారం) జనవరి 22:**

మద్యం సేవించి వాహనాలు నడపవద్దని బయ్యారం, గార్ల మండల పరిధి సీఐ ఎల్ రవీందర్ అన్నారు.రోడ్డు ప్రమాదాలను తగ్గించి వాహనదారుల సురక్షిత ప్రయాణాలను ప్రోత్సాహించాలనే లక్ష్యంతో పోలీసు శాఖ ఆధ్వర్యంలో అరైవ్-అలైవ్ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు సీఐ తెలిపారు.జిల్లా ఎస్పీ శబరిష్ ఆదేశాలతో గురువారం బయ్యారం లారీ అసోసియేషన్ వద్ద అరైవ్ అలైవ్ క్యాంపెయిన్ లో సీఐ ఎల్.రవీందర్ పాల్గొని మాట్లాడారు. వాహనదారులకు రోడ్డు భద్రత నియమాలను వివరించి బయ్యారం మండలంలో గత సంవత్సరం జరిగిన రోడ్డు ప్రమాదాలు గురించి వివరిస్తూ దానికి గల కారణాలను వివరించారు. ప్రతి ఒక్కరూ విధిగా హెల్మెట్ ధరించాలని సీట్ బెల్ట్ ధరించాలని, నిర్లక్ష్యంగా అతివేగంగా వాహనాల




నడపరాదని మైనర్లకు డ్రైవింగ్ ఇవ్వకూడదని సెల్ ఫోన్ డ్రైవింగ్ చేయరాదని ఓవర్ లోడ్ వాహనాలను నడపారాదని సూచించారు.ఈ కార్యక్రమంలో బయ్యారం ఎస్సై కే. తిరుపతి,బయ్యారం పోలీస్ సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.



# రోడ్డు భద్రత పట్ల అవగాహన పెంపొందించుకోవాలి

- జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా జిల్లా రవాణా శాఖ ఆధ్వర్యంలో ఈరోజు ములుగు జిల్లా కేంద్రంలో గల విద్యాశాఖ కార్యాలయంలో మరియు జిల్లా ప్రజా పరిషత్ బాలికల పాఠశాలలో రోడ్డు భద్రత పట్ల ట్రాఫిక్ నియమాల గురించి వాహనాలు నడిపేటప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేయడం జరిగింది అదేవిధంగా జిల్లా ప్రజా పరిషత్ బాలికల పాఠశాలలో వ్యాసరచన మరియు క్విజ్ పోటీలు నిర్వహించడం జరిగింది ఈ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థినిలకు ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ ఫోటో ముద్రణతో కూడిన నోట్ బుక్స్ బహూకరించడం జరిగినది. ఈ యొక్క కార్యక్రమంలో ములుగు జిల్లా రవాణా శాఖ అధికారులు బారాగాడి శ్రీనివాస్ వై వినోద్ రెడ్డి ములుగు జిల్లా విద్యా శాఖ అధికారి సిద్ధార్థ సిబ్బంది ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.



# డ్రంకెన్ డ్రైవ్‌లో పట్టుబడ్డ 40 మందికి జరిమానా

- కోర్టు ఆవరణలో మొక్కలు నాటాలని న్యాయమూర్తి ఆదేశం
- సామాజిక బాధ్యతను గుర్తుచేసిన జడ్జి వి. శివనాయక్

**భద్రాచలం, జనవరి 22( డిడి9 వార్త )**

డ్రంకెన్ డ్రైవ్ లో దొరికిన వ్యక్తులకు జరిమానాతో పాటు సామాజిక శిక్ష విధిస్తూ భద్రాచలం జ్యూడిషియల్ ప్రథమ శ్రేణి న్యాయమూర్తి శివనాయక్ తీర్పు వెల్లడించారు. గురువారం డ్రంకెన్ డ్రైవ్ లో దొరికిన 40 మంది వ్యక్తులను భద్రాచలం పోలీసులు భద్రాచలం జ్యూడిషియల్ ప్రథమ శ్రేణి కోర్ట్ లో ప్రవేశపెట్టగా, ప్రథమ శ్రేణి న్యాయమూర్తి వి. శివనాయక్ అట్టి వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించి, భవిష్యత్ లో మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన శిక్షలు ఉంటాయని హెచ్చరించారు. వీరికి జరిమానా విధించడంతో పాటు కోర్ట్ ఆవరణలో మొక్కలు నాటించి సామాజిక శిక్ష విధించారు. ప్రథమ శ్రేణి న్యాయమూర్తి విధించిన ఈ సామాజిక శిక్ష ను పర్యావరణవాదులు, పట్టణ ప్రజలు అభినందించారు. గతంలో కూడా న్యాయమూర్తి శివ నాయక్ డ్రంకెన్ డ్రైవ్ లో దొరికిన వ్యక్తులకు ప్రభుత్వ పాఠశాలలు, విద్యార్థుల వసతి గృహాలు శుభ్ర పరచమని శిక్షలు విధించిన విషయం విదితమే.



## వ్యాల్ల హరీష్ రెడ్డి బి ఆర్ ఎస్, కార్యకర్త కుటుంబానికి

# ప్రగాఢ సానుభూతి ఆర్థిక చేయూత

**డిడి9వార్త / రామగుండం జనవరి 23:**

బిఆర్ఎస్, పార్టీ నాయకులు అనంతుల లెనిన్ అక్క నిర్మల క్యాన్సర్ వ్యాధి తో బాధపడుతు నిన్న చనిపోయారు విషయం 43 డివిజన్ బొబ్బిలి సతీష్ కుమార్ తెలుపగ విహెచ్అర్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బిఆర్ఎస్, పార్టీ రాష్ట్ర నాయకులు వ్యాల హారిష్‌రేడ్డి వెంటనే స్పందించి అందుబాటులో లేకున్నా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ,వారికి ఆర్థిక సహాయం పది వేల రూపాయలు అందించాలని అదేశించి వెంటనే పంపించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో 43వ. డివిజన్ మాజీ కార్పొరేటర్ బొబ్బిలి సతీష్ కుమార్, మరియు స్థానిక నాయకులు బచ్చు రాజు,బట్టు తిరుపతి, బంగారు రమేష్,డెగ శ్రీనివాస్, మద్దెల అనిల్,ఉప్పు శ్రీనివాస్, గసిగంటి రఘుపతి,మామిడి రమేష్,కొత్తపల్లి రవి,న్యాత రాజు, మాతంగి రాజు.పాల్గొని సానుభూతి తెలిపారు.




# ప్రతి ఒక్కరు బాల్య వివాహ నిషేధిత చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

- **చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్,**
- **డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామి దాస్**

**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి అని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్, డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామి దాస్ పేర్కొన్నారు. గురువారం జాతీయ, రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థల ఆదేశాలను అనుసరించి, ములుగు జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ అధ్వర్యంలో"చైల్డ్ మ్యారేజ్ ఫ్రీ భారత్"ప్రచారంలో భాగంగా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిదిగా చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మేకల మహేందర్ , డిప్యూటీ చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బానోత్ స్వామి దాస్ పాల్గొని మాట్లాడారు. బాల్య వివాహ నిషేధిత చట్టం గురించి, పోక్సో చట్టం గురించి,విద్య హక్కు చట్టం గురించి, ర్యాగింగ్ చట్టం గురించి,మోటార్ వెహికల్ చట్టం గురించి వివరించారు. అలాగే బాల్య వివాహం చేస్తే నేరమని,ఎక్కడైనా బాల్య వివాహాలు జరిగిన సమాచారం ఇవ్వాలని అదేవిదంగా ఉచిత న్యాయ సహాయానికి టోల్ ఫ్రీ నెంబర్ 15100 కి కాల్ చెయ్యాలని కోరారు.ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు టీ. ప్రభాకర్, ఉపాధ్యాయులు బి. అనిత, టీ. రవి, వి. కిరణ్, మరియు విద్యార్థులు పాల్గొన్నారు.





# మహిళల సంతోషమే ప్రభుత్వ సంకల్పం

**భూపాలపల్లి జనవరి 22 ( డిడి 9 వార్త )**

మహిళలు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సంతోషంగా ఉంటుందని కాంక్షించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృతంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న సంకల్పంతో ముందుకు పోతున్నట్లు రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ ( సీతక్క ) తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ కమ్యూనిటీ హాల్లో పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు,ఇందిరమ్మ చీరెల పంపిణీ కార్యక్రమం లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పేదరిక నిర్మూలన లక్ష్యంగా వివిధ ప్రభుత్వ పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. మహిళలు సంతోషంగా ఉండాలంటే స్వతహాగా ఖర్చు పెట్టుకునే స్వేచ్ఛ ఉండాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం మహిళాభివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అధికారం చేపట్టగానే మహిళలకు రూపాయి ఖర్చు లేకుండా ఉచిత బస్సు సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. మండల సమాక్యలకు బస్సులు ఇస్తున్నామని అట్టి బస్సులు ఆర్టీసీ ద్వారా నెలకు ఒక బస్ కు 70 వేల రూపాయల వరకు ఆదాయం వస్తున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు కూడా ఐకెపి మహిళలకు ఇచ్చామని తెలిపారు. గత సంవత్సరం పాఠశాలల విద్యార్థులకు యూనిఫామ్ కుట్టించడం ద్వారా మహిళా సంఘాలకు 30 కోట్ల రూపాయలు ఆదాయం లభించినట్లు తెలిపారు. 560 మంది మహిళలకు మేడారంలో దుకాణాలు ఏర్పాటు చేసుకోవడానికి అవకాశం కల్పించామని తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరై కట్టుకోలేని పేదలకు లక్ష రూపాయలు రుణం మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఫిష్ అవుట్లెట్లు మంజూరు చేసామన్నారు. మహిళలు ఉన్నత స్థాయికి ఎదగాలని మహిళా సంఘాల బాధ్యత తనకు అప్పగించారని తెలిపారు. పేదరికం తగ్గాలని ప్రభుత్వ పథకాలు వల్ల ప్రయోజనం చేకూరాలని ఆమె తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు ఏదైనా ప్రమాదం వల్ల మరణిస్తే 10 లక్షల రూపాయల వరకు ఆర్థిక సాయం అందిస్తున్నామని, ఇప్పటివరకు రాష్ట్ర వ్యాప్తంగా 410 మందికి ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 60 లక్షల మంది మహిళలు మహిళ సంఘాలలో సభ్యులుగా ఉన్నారని తెలిపారు. రుణం తీసుకున్న సభ్యులు మరణిస్తే 2 లక్షలు రుణ బీమా ద్వారా మాఫీ చేస్తున్నామన్నారు. మహిళలు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సంతోషంగా ఉంటుందని తెలిపిన మంత్రి మార్చి నెలాఖరు వరకు ప్రతి ఒక్క మహిళలకు చీర అందిస్తామన్నారు. 3500 కోట్లు గత ప్రభుత్వం పావల వడ్డీ ఎగ్గొట్టిందని కానీ తమ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత మహిళల పేరుతో వివిధ అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. సంఘాలను ఇబ్బంది పెట్టకుండా రుణాలు ఇప్పించాలని సోలార్ పెట్రోల్ బంకులు, క్యాంటీన్లు వంటి ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.

ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ భూపాలపల్లి మున్సిపాలిటీ అభివృద్ధికి 63 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేపట్టినట్టు తెలిపారు. వార్డుల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు 15 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలన్న ప్రధాన లక్ష్యంతో మహిళలకు ఇందిరమ్మ క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, సోలార్ విద్యుత్తు వంటి పథకాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. మన నియోజకవర్గంలో విఓ సంఘాలకు సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటుకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. విఓ సంఘాలకు 10 ఎకరాలు భూమి ఇస్తే అందులో సోలార్ పవర్ ప్లాంట్ ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆర్టీసీకి నెలకి 400 కోట్ల రూపాయలు చెల్లిస్తూ ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తున్నామన్నారు. నూతన రేషన్ కార్డులు మంజూరుతో పాటు పాత కార్డులో మార్పులు చేర్పులు చేశామన్నారు. ప్రతి ఒక్కరికి ఆరు కేజీల బియ్యం ఇస్తున్నామన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీలో నూతన రేషన్ కార్డులు ఇచ్చామన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై ఏటా 14 వేల కోట్ల రూపాయల భారం పడినప్పటికి పేదలకు ఉచితంగా సన్న బియ్యం ఇస్తున్నమన్నారు. 200 లోపు ఉచిత విద్యుత్ ఇస్తున్నామన్నారు. 21,000 కోట్ల రూపాయలు రుణమాఫీ చేసామన్నారు. భూపాలపల్లి మున్సిపాలిటీకి డివిజన్ కి 20 చొప్పున 600 ఇండ్లు మంజూరు చేసామన్నారు. నియోజకవర్గంలో 3500 మంజూరు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రిలో 12 కోట్లతో ఎమ్మారై యంత్రం ఏర్పాటు చేశామన్నారు. 203 వైద్య, ఇతర సిబ్బంది పోస్టులు భర్తీ చేశామన్నారు. 14 కోట్లతో ఆసుపత్రి ఆధునీకరణ పనులు చేపట్టామన్నారు. 165 రకాల వైద్య పరీక్షలు చేస్తున్నట్టు తెలిపారు. ఏటీసీ, నర్సింగ్ కళాశాలను నిర్మించినట్లు తెలిపారు. 5.50 కోట్లతో మహిళా సంఘ భవనం, 5.50 కోట్లతో వృత్తి శిక్షణ భవనం నిర్మిస్తున్నట్లు తెలిపారు. 200 కోట్ల రూపాయలు రహదారుల అభివృద్ధికి సీతక్క మంజూరు చేశారని ఈ సందర్భంగా అభినందించారు. కోటంచ అభివృద్ధికి 12 కోట్లు కేటాయించి యాదగిరిగుట్ట మాదిరిగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు.

కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ భూపాలపల్లి మున్సిపాలిటీలో 21326 మందికి ఇందిరమ్మ చీరలు పంపణి చేస్తున్నట్లు తెలిపారు. మహిళా స్వయం సహాయ సంఘాల సభ్యులతో పాటు 18 ఏళ్ల నిండిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ చీరెలు పంపిణీ చేసస్తున్నామన్నారు. వార్డులు వారిగా షెడ్యూల్ తయారుచేసి ప్రత్యేక అధికారులను నియమించి చీరల పంపిణీ చేపట్టామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి అనేక సంక్షేమాలు కార్యక్రమాలు అమలు చేస్తున్నదని, సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాధించాలని సూచించారు. మహిళల అభివృద్ధికి కలెక్టరేట్ తో పాటు మండల కార్యాలయాలలలో మహిళ క్యాంటీన్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మూడు ఫిష్ మొబైల్ అవుట్లెట్స్ మంజూరు చేసినట్లు తెలిపారు. రెండు మెగా వాట్స్ సోలార్ విద్యుత్ ప్లాంట్ లు మంజూరు చేసామన్నారు. 10 మండలాల్లో మహిళలకు ఆర్టీసీ బస్సులు మంజూరు చేసామని అన్నారు. కుట్టు మిషన్లు, అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా పాఠశాలలో అభివృద్ధితో పాటు విద్యార్థులకు యూనిఫామ్ కుట్టించడానికి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. మహిళలకు 38 ధాన్యం కొనుగోలు కేంద్రాలను కేటాయించినట్లు తెలిపారు.

మున్సిపాలిటీ పరిధిలోని సుభాష్ కాలనీలో రామాలయం నుండి 5 ఇంక్లైన్ జంక్షన్ వరకు 2కోట్లతో నిర్మించనున్న సి.సి. రోడ్డు,సైడు కాలువ నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు.

ఈ సమావేశంలో ఎస్పీ సంకీర్త్, ట్రేడ్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విజయలక్ష్మి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, ఆర్డీఓ హరికృష్ణ, మున్సిపల్ కమిషనర్ జోన, మెప్మా పిడి రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.



# కాలిబాట నుండి కార్ల వరకు ఎడ్ల బండి నుండి హెలికాప్టర్ వరకు మేడారం రాకా

- హెలికాప్టర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలి.
- రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క.



**డీ డీ 9 వార్త, ములుగు బ్యూరో :**

మేడారంలోని సమ్మక్క సారలమ్మను దర్శనం చేసుకోవడానికి వచ్చే భక్తులు హెలికాప్టర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు దనసరి అనసూయ సీతక్క అన్నారు. గతంలో కాలినడక నుండి కార్ల మీద వచ్చిన భక్తులు నేడు ఎడ్ల బండ్లను వదిలి హెలికాప్టర్ పై రావడానికి సిద్ధమవుతున్నారని అన్నారు. గురువారం జిల్లా కేంద్రానికి సమీపంలోని డిగ్రీ కళాశాల ఆవరణలో తంబి సంస్థవారు హెలికాప్టర్ సేవలను సద్వినియోగం చేసుకోవడానికి ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ అమ్మవార్లను సత్వరమే దర్శనం చేసుకోవడానికి సమయం వృధా కాకుండా హెలికాప్టర్ సేవలను రాష్ట్ర పర్యాటక శాఖ చేపట్టిందని, హనుమకొండ జిల్లా కేంద్రం నుండి మేడారం వరకు తిరిగి మేడారం నుండి హనుమకొండ కు వెళ్లేందుకు అతి తక్కువ ధరలలో ఒక్కొక్కరికి 31 వేల రూపాయల టికెట్ నిర్ణయించిందని, అంతేకాకుండా మేడారం పరిసర ప్రాంతాల్లో హెలికాప్టర్ ద్వారా పర్యటించడానికి 4 వేల 8 వందల రూపాయల టికెట్ ను ఖరారు చేశారని వివరించారు. గతంలో మహా జాతర సందర్భంగా అప్పటి పాలకులు నామమాత్రంగా నిధులు కేటాయించగా నేడు రాష్ట్రంలోని ప్రజాప్రభుత్వం గద్దెల పునరుద్ధరణ పనులతో పాటు అభివృద్ధి కార్యక్రమాల కోసం 2 వందల 51 కోట్ల రూపాయలను కేటాయించడం జరిగిందని అన్నారు. నేటి నుండి ఈ నెల 31 వరకు వీరి సేవలు కొనసాగుతాయని తెలిపారు. థంబి ఏవియేషన్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఈ సర్వీస్ నిర్వహిస్తుంది.బుకింగ్ వివరాలు:

ఫోన్: 9676320139, 8530004309, 7660939509

వెబ్‌సైట్ www.helitaxii.com

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంపత్ రావు, జిల్లా గ్రంధాలయ చైర్మన్ రవిచందర్, ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణి, పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం తోనే మహిళలు అభివృద్ధి

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- షాద్ నగర్ నియోజక వర్గానికి 59 భవనాలు రూ.5.90 కోట్లతో ఏప్రిల్ వరకు పూర్తి చేయాలి
- చౌదరిగుడా, ఫరూక్ నగర్, కేశంపేట, కొందుర్గు మండలాల్లో త్వరలోనే పనులు



**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి9వార్త(జనవరి22)...**

షాద్ నగర్ నియోజకవర్గంలో డ్వాక్రా మహిళల కృషి చేయడమే ధ్యేయమని షాద్ నగర్ ఎమ్మెల్యే,రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ అన్నారు. గురువారం డ్వాక్రా మహిళ సహకార సంఘం నూతన భవనాలకు సంబంధించిన వివరాలను మీడియా సమావేశంలో ఎమ్మెల్యే ప్రకటించారు. సమావేశంలో ఆయన పేర్కొంటూ.షాద్ నగర్ నియోజకవర్గంలో చౌదరిగుడా,ఫరూక్ నగర్, కేశంపేట, కొందుర్గు మండలాల్లో త్వరలోనే భవన నిర్మాణ పనులను పూర్తి చేయాలని రాజకీయాలకు కచ్చితంగా గ్రామాల్లో అభివృద్ధి కొనసాగాలని ఆయన కోరారు.చౌదరిగుడా 22 భవనాలు, ఫరూక్ నగర్ 17 భవనాలు, కేశంపేట 11 భవనాలు, కొందుర్గు 9 భవనాలు ఆయా మండలాల్లో ప్రభుత్వం మంజూరు చేసిందని పేర్కొన్నారు.సంబంధిత శాఖ మంత్రి సీతక్క చొరవతో భవనాలను నియోజకవర్గానికి పెద్ద ఎత్తున మంజూరు చేయడం పట్ల ఆయన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.గతంలో మరో 2 కోట్ల రూపాయల విలువైన భవనాలను ప్రభుత్వం మంజూరు చేసిందని ఏప్రిల్ నాటికి త్వరలోనే పనులు పూర్తిచేయాలని కోరారు. దాదాపు తాను వచ్చాక 70 డ్వాక్రా మహిళా సంఘం భవనాలను మంజూరు చేయడం జరిగిందని రూపాయలు 8 కోట్లతో ఈ పనులు పూర్తి చేయాలని ఆయన కోరారు. రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో డ్వాక్రా మహిళలు ఆర్థికంగా ప్రగతి సాధించేలా అనేక పథకాలను రూపొందిస్తున్నట్లు చెప్పారు. మహిళలు బ్యాంకుల ద్వారా రుణాలను పొంది స్వయం ఉపాధి యూనిట్లను నెలకొల్పి అంచలంచెలుగా ఉన్నత స్థాయికి చేరుకోవాలని, ప్రభుత్వ సహకారం ఉంటుందని తెలిపారు.కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే చెప్పుకొచ్చారు .ఈ విలేకరుల సమావేశంలో ఈ విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చేన్నయ్య, అగ్గనూరు బస్వం, సర్వర్ పాషా, పురుషోత్తం రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ సీతారాం పాల్గొన్నారు...

# అదుపుతప్పి ఆటో బోల్తా పడి తీవ్ర గాయాలకు గురైన ప్రయాణికులు- అంతర్గాం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బోగె వెంకటస్వామి

- గాయాలైన వారిని ఆసుపత్రి తరలించి మానవత్వం చాటిన- అంతర్గం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బోగేవెంకట స్వామి

**పెద్దపల్లి జిల్లా, డి డి 09 వార్త జనవరి 22**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం టి టి ఎస్ అంతర్గం గ్రామం పెద్ద బావి మూల వద్ద పెద్దంపేట నుంచి అంతర్గాం వస్తున్న టువంటి అంతర్గాం కు చెందిన ఆటో బోల్తా పడి ఆటో డ్రైవర్ తో సహా ముగ్గురు ప్రయాణికులకు తీవ్ర గాయాలు కావడం జరిగింది. సమాచారం అందుకొని సంఘటన స్థలానికి చేరుకున్న అంతర్గాం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ బోగె వెంకట స్వామి అత్యవసర 108 అందుబాటులో లేకపోవడంతో తాను వారి పోలీస్ జీప్ లో గాయలై న ఆటో డ్రైవర్ ను,మిగత వారిని దారివైపుగా వస్తున్నటువంటి ఆటోలలో గాయాలైనటువంటి వారిని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించడం జరిగింది. వివరాల్లోకి వెళితే టిటిఎస్ అంతర్గాం గ్రామానికి నేరెళ్ల పద్మ, అమృతమ్మ ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులు, అక్బర్ నగర్ కు చెందిన మల్లమ్మ, టి టి ఎస్ అంతర్గాం గ్రామానికి



చెందిన ఆటో డ్రైవర్ ఆటో లో పెద్దంపేట పోచమ్మ వద్దకు వెళ్లితిరిగి అంతర్గాం వైపు రాగా ఆటో బోల్తా పడితీవ్ర గాయాల పాలు కావడం జరిగిందని తదుపరి విషయాలు తెలుసుకుని కేసు దర్యాప్తు చేస్తున్నట్టు



అంతర్గాం సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ భోగె వెంకటస్వామితెలిపారు.అంతేకాకుండా సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ దగ్గరుండి తన జీపు లో గాయాల పాలైన వారిని ఎక్కించి మానవత్వం చాటడం జరిగింది.



# యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించేందుకే సీఎం కప్ నిర్వహణ సర్పంచ్ భాస్కర్ గౌడ్

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి9వార్త(జనవరి22)...**

కేశంపేట మండలం పరిధిలో, నిర్దవెల్లి గ్రామం లోగ్రామీణ స్థాయి క్రీడాకారులను ప్రోత్సహించి, యువతను క్రీడల వైపు ఆకర్షించాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం సీఎం కప్ క్రీడా పోటీలను నిర్వహిస్తోందని నిర్దవెల్లి గ్రామ సర్పంచ్ చెదురువెల్లి భాస్కర్ గౌడ్ తెలిపారు. గురువారం నిర్దవెల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో నిర్వహించిన సీఎం కప్ క్రీడా పోటీలను సర్పంచ్ భాస్కర్ గౌడ్ ప్రారంభించారు.మాట్లాడుతూ ప్రతి గ్రామంలో క్రీడలపై అవగాహన పెరిగితే యువత శారీరకంగా,మానసికంగా బలపడుతుంది. గ్రామీణ ప్రాంతాల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులు రాష్ట్ర,జాతీయ స్థాయికి ఎదగాలన్నదే సీఎం కప్ ప్రధాన ఉద్దేశ్యం" అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కర్ణాకర్ గౌడ్, శారీరక శిక్షణ ఉపాధ్యాయుడు కృష్ణారెడ్డి, రవికుమార్,పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్, గ్రామ వార్డు సభ్యులు సిలువేరు చంద్రయ్య, రమేష్,చందు, మంజుల జగదీష్, దిద్దెల జంగయ్య, మూవీస్ ఖాన్, ముత్యాలు,శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# మణుగూరులో మొదలైన క్రీడా సంబరాలు..

- మణుగూరు క్రికెట్ కప్ (MCC) సీజన్ - 3. గ్రేస్ బాల్ టోర్నమెంట్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం..

**మణుగూరు. జనవరి 22 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మణుగూరు పట్టణం లోని గ్రౌండ్ నందు గురువారం నాడు మణుగూరు క్రికెట్ కప్ (MCC)- సీజన్ 3 గ్రేజ్-బాల్ క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ప్రారంభమైంది. ఈ క్రీడా కార్యక్రమానికి పినపాక శాసనసభ్యులు శ్రీ పాయం వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించి క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... యువతను క్రీడల వైపు ప్రోత్సహించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజం నిర్మించవచ్చని, క్రీడలు క్రమశిక్షణ, ఐక్యత, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు. మణుగూరు ప్రాంతంలో క్రీడా సదుపాయాల అభివృద్ధికి తమ పూర్తి సహకారం ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో... మున్సిపల్ కమిషనర్ ప్రసాద్ రావు, ఎస్సై నాగేష్, మండల అధ్యక్షులు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, దొబ్బల వెంకటప్పయ్య, పగిడేరు మాజీ సర్పంచ్ తాటి బిక్షం, ఐ ఎన్ టి యు సి రాష్ట్ర నాయకులు సామా శ్రీనివాస్ రెడ్డి, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, పాతూరు వెంకన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు, క్రీడాభిమానులు, యువత తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రతిభ కలిగిన వారిని వెలికితీటమే సీఎం కప్ ప్రధాన ఉద్దేశం నారాయణపురం సర్పంచ్ మడకం. కుమారి ఆంధ్రయ

**అశ్వరావుపేట:( డి డి 9 వార్త)**

ఈరోజు జడ్పీహెచ్ఎస్ నారాయణపురం హై స్కూల్ ఆవరణంలో సీఎం కప్ గేమ్స్ 2026 సందర్భంగా హై స్కూల్ పిల్లలకు ఆటల పోటీలు పెట్టడం జరిగినది. వారిని ఉద్దేశించి క్రింది స్థాయి నుంచి క్రీడలను ప్రోత్సహించటం గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభ కలిగిన వారిని వెలికితీయటమే సీఎం కప్ ప్రధాన లక్ష్యం అని సర్పంచ్ కుమారి, ఆంధ్రయ్య అన్నారు. మన స్కూలు నుంచి మండల, జిల్లా ,రాష్ట్రస్థాయిలకు మన విద్యార్థులు ఎంపిక కావాలని వారు ఆశించారు దీనికి తగ్గట్టుగా విద్యార్థులను స్కూలు ఉపాధ్యాయులు తీర్చిదిద్దాలని సర్పంచ్ కుమారి,ఆంధ్రయ్య కోరారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ మహేశ్వరి, గ్రామ పెద్దలు, విద్యార్థి విద్యార్థినుల తల్లిదండ్రులు, ప్రధాన ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు

# కుర్చీ కోసం కుస్తీ

- చైర్మన్ పీఠం ఎవరిని వరించనుంది?
- వైరాలో హాట్ టాపిక్‌గా మారిన మున్సిపల్ రాజకీయం
- అదృష్టం ఎవరికి... కాంగ్రెస్ ఆశీస్సులు ఎవరి పై?




**వైరా, జనవరి 22 (డిడి9 వార్త):**

వైరా మున్సిపాలిటీ ఎన్నికలు రోజు రోజుకూ ఉత్కంఠను రేకెత్తిస్తున్నాయి. మున్సిపల్ చైర్మన్ కుర్చీ కోసం నేతల మధ్య పోటీ తారస్థాయికి చేరింది. చైర్మన్ పదవి తనదేనంటూ పలువురు గట్టి ప్రయత్నాలు చేస్తుండటంతో, పత్రికలు–సోషల్ మీడియా వేదికగా ప్రచారాలు జోరుగా సాగుతున్నాయి.

ఇంతకీ చైర్మన్ కుర్చీ ఎవరి సొంతం కానుంది? అన్న ప్రశ్నతో అటు ప్రజలు, ఇటు ఆశావహులు, కాంగ్రెస్ శ్రేణులు, ప్రతిపక్షాలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నాయి. ప్రస్తుతం వైరాలో ఇదే అంశం హాట్ టాపిక్‌గా మారింది.

అనూహ్యంగా చైర్మన్ పదవి జనరల్ మహిళకు కేటాయించడంతో పలువురు నేతలు తమ సతీమణులను బరిలోకి దింపుతున్నారు. ఇప్పటివరకు ఆరుగురు అభ్యర్థుల పేర్లు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.

బరిలో ఉన్న వారిగా:

మాజీ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ సతీమణి ఇందుమతి,

లయన్స్ క్లబ్ పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ సతీమణి, ప్రముఖ వైద్యురాలు డాక్టర్ కాపా చంద్రకళ,

మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాములు సతీమణి ముళ్లపాటి విజయలక్ష్మి,

కాంగ్రెస్ నాయకులు రాంపూడి రోశయ్య కోడలు రాంపూడి రాజ్యలక్ష్మి,

యడ్లపల్లి వీరయ్య చౌదరి సతీమణి యడ్లపల్లి వనజ,

కొప్పురావూరి శబరినాధ్ సతీమణి ప్రవల్లిక పేర్లు వినిపిస్తున్నాయి.

అయితే నోటిఫికేషన్ విడుదల సమయంలో మరికొందరు కూడా చైర్మన్ రేస్‌లోకి వచ్చే అవకాశముందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. వైరాలో ఒక వర్గానికి చెందిన నేతకు ఉన్న బలమైన రాజకీయ నేపథ్యం, తాతల కాలం నుంచే కొనసాగుతున్న రాజకీయ వారసత్వం, గట్టి ఓటు బ్యాంక్ కారణంగా ఆయన సతీమణి రంగంలోకి దిగితే రాజకీయ సమీకరణాలు పూర్తిగా మారే అవకాశముందని చర్చ సాగుతోంది.

ఏది ఏమైనప్పటికీ, కాంగ్రెస్ అధిష్టానం ఆశీస్సులు ఎవరి పై పడతాయి?

వైరా మున్సిపల్ చైర్మన్ పీఠం ఎవరిని వరించనుంది? అన్నది ఇప్పుడు సర్వత్రా ఉత్కంఠగా మారింది.



## పీహెచ్ సీ లో శ్రమదానం-సమిష్టి భోజనం

**చర్ల, జనవరి 22 (డిడి 9 వార్త)**

మండల కేంద్రంలో గురువారం జిల్లా వైద్యాధికారి డాక్టర్ తుకారాం రాథోడ్ ఆదేశానుసారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, చర్ల(కొయ్యూరు) నందు శ్రమదానంసమిష్టి భోజనం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆవరణలో శ్రమదానం చేశారు. మొక్కలకు నీటిని అందించారు. కుర్చీలాట, కబడ్డీ లాంటి ఆటలు ఆడారు.

అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అందరూ కలిసి భోజనం చేశారు. డాక్టర్ హారిక మెడికల్ ఆఫీసర్ చర్ల (కొయ్యూరు) మాట్లాడుతూ జిల్లా వైద్యాధికారి ప్రారంభించిన కార్యక్రమం ప్రతి నెల మూడోవ గురువారం లేదా నాలుగవ గురువారం నిర్వహించే శ్రమదానం సమిష్టి భోజనం కార్యక్రమం చాలా మంచి కార్యక్రమమని దీని ద్వారా అందరూ కలిసికట్టుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశుభ్రపరచి మొక్కలు నాటడం, మొక్కలకు నీరు అందించడం, సమయం ఉంటే ఉల్లాసంగా ఆటలు ఆడడం, అందరూ కలిసి భోజనం చేయడం ద్వారా పనిచేస్తున్న సిబ్బంది తిరిగి తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించడానికి, ఉద్యోగుల మధ్య స్నేహభావం పెరగడానికి దోహద పడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్న వైద్యసిబ్బంది, ఆశ కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హోమియోపతి డాక్టర్ పూజ, ఆర్బిఎస్కె డాక్టర్ స్ఫూర్తి, మొబైల్ డాక్టర్ సచిన్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ రామలక్ష్మి, హెల్త్ సూపర్వైజర్ రాంప్రసాద్, కనకదుర్గ, వైద్య సిబ్బంది ,ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమ్మక్క- సారలమ్మ జాతర ప్రాంగణం ప్రారంభోత్సవం చేసిన- రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్

- పెద్ద బావికి చుట్టు ఫెన్సింగ్, జాలి వేయించడానికి తగిన చర్యలు తీసుకుంటా- రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్

**పెద్దపల్లి జిల్లా, డిడి 09 వార్త జనవరి 22**

పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండలం అంతర్గం సమ్మక్క సారలమ్మ జాతర జరుగు ప్రాంగణాన్ని రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ప్రారంభించడం జరిగింది. అనంతరం అంతర్జాన్ పెద్దబావిని సందర్శించి, గతం నుండి ప్రజలకు వినియోగంలో లేనటువంటి బావిని నూతనంగా ఎన్నికైనటువంటి టి టి ఎస్ అంతర్గం సర్పంచ్ ఆంగోత్ ఆంగోతు రవి కుమార్ నాయక్ ప్రజలకు నీరు ఉపయోగపడే విధంగా బావిని క్లీన్ చేసిన విధానాన్ని రామగుండం శాసనసభ్యులు అభినందించి. సర్పంచ్ రవి కుమార్ నాయక్ శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ కు బావి చుట్టూ ఫెన్సింగ్ వేయడానికి బావిలో ఏమి పడకుండా జాలి వేయించడానికి కావలసిన పి న్షన్, పైన జాలి కావాలని కోరగా దానికి శాసనసభ్యులు సానుకూలంగా స్పందించారని దీనికి రామగుండం శాసనసభ్యులు రాజు ఠాగూర్ కు గ్రామం తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపినట్టు సర్పంచ్అంగోత్ రవికుమార్ నాయక్ తెలిపారు. అనంతరం సమ్మక్క సారలమ్మ జాతర, చేతిపంపు బోరు ప్రారంభించడం జరిగింది. అనంతరం గోదావరి నది ఒడ్డు నున్నటువంటి శివాలయాన్ని శివున్ని, సమ్మక్క సారలమ్మలను రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ దర్శించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఆర్డీవో, గోలివాడ స్పెషల్ ఆఫీసర్ అలేఖ్య పటేల్, జాతర కమిటీ చైర్మన్ గీట్ల శంకర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ చంద్ర రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, వివిధ శాఖల



ప్రభుత్వ అధికారులు, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, జాతర కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## విశాఖలో 'భద్రాద్రి రామయ్య' కల్యాణం రద్దు

- కల్యాణం పేరుతో వసూళ్లకు పాల్పడటమే కారణం
- అనుమతులు రద్దు చేసిన భద్రాచలం ఈవో కే దామోదరరావు

**భద్రాచలం, జనవరి 22 ( డిడి9 వార్త )**

ఏపీలోని విశాఖపట్నంలో ఆదివారం నిర్వహించనున్న భద్రాద్రి రామయ్య కల్యాణం, శోభ యాత్రకు భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం తరపున ఇచ్చిన అనుమతులను రద్దు చేస్తున్నట్లు దేవస్థానం ఈవో కె.దామోదర్‌రావు తెలిపారు. దేవాదాయశాఖ నిబంధనలకు విరుద్ధంగా వీ వైశ్య సంస్థ వారు మంగళ సేవ పేరుతో రూ.11,116, అనుగ్రహ కల్యాణం నిమిత్తం రూ.5,116లు చెల్లించాలని సామాజిక మాధ్యమాల్లో ప్రచారం చేయడం మా దృష్టికి వచ్చిందన్నారు. ఈ విషయమై తగిన విచారణ జరిపి భద్రాద్రి రామాలయ ప్రతిష్టకు ఇబ్బంది కలిగినందున ముందస్తు చర్యల్లో భాగంగా వీవైశ్య సంస్థకు భద్రాద్రి రామయ్య కల్యాణం నిర్వహణకు ఇచ్చిన అనుమతులను రద్దు చేయడంతో వారు చెల్లించిన రూ.25 వేలను అపరాధ రుసుముగా దేవస్థానం ఖాతాలో జమ చేస్తూ ఆదేశాలు జారీ చేసినట్లు వెల్లడించారు. అదేవిధంగా భద్రాచలం రాముడి పేరు, చిత్రాలను దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని భద్రాద్రి రామయ్య మూలమూర్తులపై పేటెంట్ హక్కుల దేవస్థానంకే ఉన్నాయని ఎవరైనా నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని వివరించారు.



# వృత్తి నైపుణ్యాలతోనే గిరిజన యువతకు ఉజ్వల భవిష్యత్తు

- **ఐటీడీఏ ద్వారా శిక్షణ పొంది జీవితంలో స్థిరపడాలి**
- **వైటీసీలో శిక్షణను పర్యవేక్షించిన ప్రాజెక్టు అధికారి బి. రాహుల్**




**భద్రాచలం, జనవరి 22 (డిడి9 వార్త )**

నిరుద్యోగులైన గిరిజన యువతీ, యువకులు వృత్తి నైపుణ్యాలు పెంపొందించుకొని ప్రభుత్వ రంగ సంస్థలలో జీవనోపాధి పెంపొందించుకోవడానికి అందివచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని జీవితంలోస్థిరపడాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం నాడు ఐటిడిఏ ప్రాంగణం లోని వైటీసీలో గిరిజన యువతి యువకులకు గెస్ట్ సర్వీస్ అసోసియేట్, ఎలక్ట్రానిక్ హార్డ్వేర్, డ్రోన్ సర్వీస్ ఎలక్ట్రీషియన్ శిక్షణ అందిస్తున్న కేంద్రాన్ని ఆయన సందర్శించారు. ఇప్పటివరకు నేర్చుకున్న శిక్షణ గురించి యువతి,యువకులను ప్రాక్టికల్ ద్వారా అడిగి తెలుసుకున్న అనంతరం ఆయన మాట్లాడుతూ డ్రోన్ ఆపరేటర్, కంప్యూటర్ హార్డ్వేర్ ఎలక్ట్రానిక్, రిసెప్షనిస్ట్ అసోసియేషన్ శిక్షణ తీసుకుంటున్న యువతి,యువకులకు పలు సూచనలు ఇస్తూ పై చదువులు చదువుకొని ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా ఐటీడీఏ ద్వారా వివిధ కోర్సులలో వృత్తి నైపుణ్యాలకు సంబంధించిన శిక్షణలు యువతి, యువకులు శ్రద్ధగా నేర్చుకొని వివిధ ప్రైవేట్ రంగాలలో ఉద్యోగ అవకాశాలు పొంది కుటుంబాలను పోషించుకోవాలని అన్నారు. డ్రోన్ సర్వీస్ శిక్షణ చేసిన యువతి యువకులకు నూతనంగా వ్యవసాయ రంగంలో వినూత్న మార్పులు రావడంతో డ్రోన్ ద్వారానే వ్యవసాయానికి సంబంధించి అన్ని పనులు చేసుకోవచ్చని అన్నారు. గెస్ట్ సర్వీస్ అసోసియేట్ శిక్షణ తీసుకుంటున్న యువతీ యువకులు శిక్షణ పూర్తి అయిన తర్వాత వారు పనిచేస్తున్న సంస్థలలో చాలా ఓపిక మరియు సహనముతో విధులు నిర్వహిస్తే ఏ సంస్థలో పనిచేసిన ముందుకు పోతామని అన్నారు. ఎలక్ట్రానిక్ హార్డ్వేర్, గెస్ట్ సర్వీస్ అసోసియేషన్ శిక్షణ పూర్తి చేసుకున్న యువతీ యువకులకు హైదరాబాదులో వివిధ ప్రైవేటు రంగములలో పనిచేయడానికి అవకాశాలు కల్పించడం జరుగుతుందని అన్నారు. ఈ మూడు కోర్సులలో శిక్షణ తీసుకుంటున్న యువతీ యువకులు ప్రతి రోజు తప్పనిసరిగా ఇంగ్లీషులోనే మాట్లాడుకుంటే తీసుకుంటున్న శిక్షణ చాలా సులభతరం అవుతుందన్నారు. అనంతరం ఈనెల 27న గిరిజన భవనంలో జరిగే సి ఎస్ ఆర్ సమ్మిట్ ఏర్పాట్లకు సంబంధించిన పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో సహాయ ప్రాజెక్టు అధికారి జనరల్ డేవిడ్ రాజ్, జేడీఎం హరికృష్ణ, వివిధ కోర్సుల శిక్షకులు శ్రీనివాస్, అరుణ, సులోచన, అబ్దుల్, భవాని, అనూహ్య, వినీత, సమ్మయ్య యువతీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజన సంస్కృతికి ప్రతిబింబం.. ట్రైబల్ మ్యూజియం

- **విద్యార్థులకు అవగాహన కల్పించడంలో మ్యూజియం పాత్ర కీలకం**
- **భద్రాచలం డీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ భవాని**

**భద్రాచలం, జనవరి 22 (ఈనాడు):**



గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు మరియు వారి ప్రాచీన జీవన విధానానికి భద్రాచలంలోని ట్రైబల్ మ్యూజియం నిలువుటద్దంలా నిలుస్తోందని స్థానిక డీఈడీ కళాశాల ప్రిన్సిపాల్ భవాని కొనియాడారు. గురువారం ఐటీడీఏ ప్రాంగణంలోని మ్యూజియంను కళాశాల అధ్యాపకులు, విద్యార్థినులతో కలిసి ఆమె సందర్శించారు. ఈ సందర్భంగా మ్యూజియంలోని కళాఖండాలను, గిరిజన పూర్వీకులు వాడిన వస్తువులను ఆసక్తిగా తిలకించారు.

**అంతరించిపోతున్న కళలకు జీవం:**

అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ.. నేటి తరానికి గిరిజన ఆచార వ్యవహారాలు, కట్టుబాట్లు తెలిసేలా మ్యూజియంను తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. ముఖ్యంగా ప్రతి కళాఖండం చరిత్రను తెలుగులో వివరించడం వల్ల విద్యార్థులకు పూర్తిస్థాయిలో అవగాహన కలుగుతోందని తెలిపారు. గిరిజన భాష, వేషధారణ కనుమరుగు కాకుండా ఐటీడీఏ పీఓ రాహుల్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవడం, స్వయంగా ఆయన కోయ భాష నేర్చుకుని గిరిజనులను ప్రోత్సహించడం గర్వకారణమని ఆమె పేర్కొన్నారు.

**ఆకట్టుకుంటున్న వాతావరణం:**

మ్యూజియం ప్రాంగణంలోని బోటింగ్ పాయింట్, సెల్ఫీ పాయింట్లు, ప్రాచీన గిరిజన గృహాల నమూనాలు విద్యార్థినులను విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థులకు విజ్ఞానంతో పాటు వినోదాన్ని అందించేలా ఇక్కడ క్రీడా స్థలాన్ని ఏర్పాటు చేయడం బాగుందని ఆమె అన్నారు. పాఠశాలలు, కళాశాలల కోసం ప్రత్యేక ప్యాకేజీల ద్వారా మ్యూజియం సందర్శనకు అవకాశం కల్పిస్తే మరింత మంది విద్యార్థులకు గిరిజన చరిత్రపై అవగాహన పెరుగుతుందని సూచించారు. ఈ సందర్శనలో కళాశాల అధ్యాపకులు నాగేశ్వరరావు, బేబీ రాణి, సుధాకర్, సురేష్, నగేష్‌తో పాటు మ్యూజియం ఇన్‌ఛార్జ్ వీరాస్వామి, మాధవి, చలపతిరావు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థినులు పాల్గొన్నారు.

# ఐటీడీఏ ఉద్యోగులు, ఉపాధ్యాయులకు క్రీడా పోటీలు

- **నేటి నుంచే కిన్నెరసాని క్రీడా పాఠశాలలో నిర్వహణ: పీవో రాహుల్**

**భద్రాచలం జనవరి 22 డిడి9 వార్త**

ఐటీడీఏ పరిధిలో పనిచేయుచున్న ఉద్యోగులు మరియు ఉపాధ్యాయులకు మొట్టమొదటిసారిగా వివిధ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ గురువారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు.

ఈనెల 23, 24 తేదీలలో కిన్నెరసాని లోని ప్రభుత్వ మోడల్ క్రీడా పాఠశాలలో నిర్వహించ బడునని ఆయన అన్నారు. ఈ క్రీడల వలన శారీరక ఉల్లాసం పొందుటకు, పని ఒత్తిడి తగ్గించుటకు, ప్రతి ఉద్యోగి ఆరోగ్యంగా ఉండడంతోపాటు ఐక్యత స్నేహభావం కలిగి ఉండడానికి ఈ క్రీడలు ఎంతో దోహదం చేస్తాయని ఆయన అన్నారు.

ఉద్యోగులు, ఉపాధ్యాయులు తమకిష్టమైన క్రీడలు పురుషులకు మరియు స్త్రీలకు వేరువేరుగా నిర్వహించడం జరుగుతుందని, ఇందులో వాలీబాల్, టెన్నికాయిట్, సెటిల్ బ్యాట్మెంటన్, చదరంగం (చెస్సు), క్యారమ్స్, మ్యూజికల్ చైర్, 50 మీటర్ల పరువు పందెం, షాట్ పుట్, మహిళలకు స్కిప్పింగ్, లెమన్ స్పూన్, పురుషులకు క్రికెట్ క్రీడలు కూడా నిర్వహించడం జరుగుతుందని అన్నారు. కావున



ఆసక్తిగల ఉద్యోగులు, ఉపాధ్యాయులు ఈనెల 23 శుక్రవారం రోజు ఉదయం 9 గంటలకు పాల్వంచలోని కిన్నెరసాని ప్రభుత్వ మోడల్ క్రీడ పాఠశాల యందు తమ పేర్లు నమోదు చేసుకొని వివిధ క్రీడలలో పాల్గొనాలని ఆయన కోరారు.




## మణుగూరు మండల ఉప సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా గాండ్ల.సురేష్ ఏకగ్రీవ ఎన్నిక..

**మణుగూరు. జనవరి 22 (డి డి 9వార్త)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,మణుగూరు మండలం,సమితి సింగారం గ్రామపంచాయతీ పరిధిలో గల పద్మశాలి భవన్ నందు గురువారం నాడు జరిగిన మణుగూరు మండల ఉప సర్పంచ్ ల సంఘం సమావేశంలో... మణుగూరు మండల ఉపసర్పంచ్ ల సంఘం అధ్యక్షులు గా గాండ్ల సురేష్ , ప్రధాన కార్యదర్శి గా గోరంట్ల కనకయ్య, కోశాధికారి గా కొట్టుం మనోజ్ కుమార్, గౌరవ సలహాదారులు గా గువ్వా రాంబాబు, ఉపాధ్యక్షులు గా పులిగిల్ల రమేష్, సహాయ కార్యదర్శి గా బోడ శీను నాయక్, కార్యవర్గ సభ్యులుగా సభ్యులుగా కొమరం మధు కుమార్, పెనుగొండ మహేష్, కొండ్రు శ్రీనివాస్ లను ఎన్నుకోవడం జరిగినది.

## నేడు మెగా పేరెంట్స్ & టీచర్స్ మీటింగ్...

- **ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్.. కోగిల విజయ్ కుమార్.**




**జనవరి 22 డిడి 9 వార్త వెంకటాపురం.**

వెంకటాపురం మండల కేంద్రంలో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గౌరవ ఇంటర్ విద్యాశాఖ కమిషనర్ గారి ఆదేశానుసారం నేడు ఉదయం 11 గంటలకు.. మెగా పేరెంట్స్ & టీచర్స్ మీటింగ్ నిర్వహించడం జరుగుతుందని.. ఈ సమావేశంలో కళాశాలలో విద్యార్థుల ప్రతిభా పరిశీలన, కళాశాల లో వారి హాజరు శాతం, మాస, త్రైమాసిక, అర్ధవార్షిక పరీక్షలలో విద్యార్థుల ప్రగతిపై తల్లిదండ్రులతో చర్చించడం జరుగుతుందని.. కావున ఇట్టి సమావేశమునకు విద్యార్థిని, విద్యార్థుల తల్లిదండ్రులు విధిగా హాజరు కాగలరని కళాశాల ప్రిన్సిపాల్ పత్రికా ముఖంగా కోరడమైనది.

## అల్లాడి సావిత్రికి నివాళి అర్పించిన పొదేం వీరయ్య.

**దుమ్ముగూడెం, జనవరి 22 (డిడి9 వార్త)**

దుమ్ముగూడెం గ్రామానికి చెందిన శ్రీ ముత్యాలమ్మ ఆలయ కమిటీ సభ్యులు అల్లాడి వెంకటేశ్వరావు సతీమణి అల్లాడి సావిత్రి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం తెలిసిందే. బుధవారం నిర్వహించిన ఆమె దశదిన కార్యక్రమంలో అటవీ శాఖ కార్పొరేషన్ చైర్మన్ పొదేం వీరయ్య పాల్గొని సావిత్రి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అల్లాడి వెంకటేశ్వరావు ను ఆయన కుటుంబ సభ్యులను పొదేం వీరయ్య పరామర్శించి, ఈ దుఃఖ సమయంలో ధైర్యంగా ఉండాలని తెలిపారు. సావిత్రి మృతి కుటుంబానికి తీరని లోటని పేర్కొంటూ ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో దుమ్ముగూడెం కాంగ్రెస్ మండల నాయకులు, యువ నాయకులు తదితరులు పాల్గొని మృతురాలికి నివాళులు అర్పించారు.






# ట్రాఫిక్ నిబంధనలను అధిక్రమిస్తే చర్యలు తప్పవు

- **సైబరాబాద్ ట్రాఫీక్ డీసీసీ సాయిమనోహర్**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి9వార్త(జనవరి17)...**

ట్రాఫిక్ నిబంధనలను అధిక్రమిస్తే చర్యలు తప్పవు నిదానమే ప్రధానంగా ముందుకు సాగాలని సైబరాబాద్ ట్రాఫీక్ డీసీసీ సాయిమనోహర్ అన్నారు.రహదారి భద్రత మాసోత్సవాన్ని పురస్కరించుకుని ఆరైవ్ ఆలైవ్‌లో భాగంగా అవుట్‌రీచ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....ఒక క్షణం నిర్లక్ష్యం ప్రాణాంతకంగా మారుతోందన్నారు. వాహన దారులు ఖచ్చితమైన నియమ నిబంధనలు పాటించాలన్నారు. అధిక వేగం, ఒవర్‌టేకింగ్, డ్రైవ్ చేసేటప్పుడు మొబైల్ ఫోన్ వినియోగం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వంటి మానవ తప్పిదాల వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. హెల్‌మ్‌ట్, సీట్‌బెల్ట్, వాడకం ప్రాణ రక్షణకు కవచం లాంటివని..వీటిని నిర్లక్ష్యం చేయరాదన్నారు.ముఖ్యంగా యువత ట్రాఫిక్ నియమాలను అతిక్రమించకుండా, కుటుంబాల భవిష్యత్తును దష్టిలో ఉంచుకొని బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని సూచించారు.రహదారి భద్రత కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని ప్రతి పౌరుడు ఇందులో భాగస్వామి కావాలని ఆయన పిలుపునిచ్చారు.ఈ అవగహన కార్యక్రమాల ద్వారా ప్రజల్లో మార్పు తీసుకురావడమే తమ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ హన్మంత్‌రావు, ఏసీపీ చంద్రశేఖర్‌రెడ్డితోపాటు వివిధ పోలీస్ ట్రాఫీక్ స్టేషన్‌లకు చెందిన ఇన్ స్పెక్టర్లు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణాదారుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- **మండల విద్యాశాఖ అధికారి డి పుల్లారావు**

**బోనకల్,జనవరి 22,(డీడీ9 వార్త):**

మానవ అక్రమ రవాణా పై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండడమే అసలైన అప్రమత్తత అని పిల్లలు మహిళలు ఎవరూ కూడా అక్రమ రవాణాకు గురి కాకుండా సురక్షితంగా ఉండాలని మండల విద్యాశాఖ అధికారి దామాల పుల్లారావు అన్నారు .

స్కోప్ ఆర్డి మై ఛాయిసెస్ ఫౌండేషన్ మరియు పోలీస్ మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం ఆధ్వర్యంలో మండలంలోని స్థానిక ఆలపాడు ఉన్నత పాఠశాల నందు సురక్షిత గ్రామ కార్యక్రమం నిర్వహించారు,

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అనేది ప్రపంచంలో మూడవ అతిపెద్ద వ్యవస్థీకృతమైన నేరం అని అది ఏ రూపంలోనైనా మహిళలను పిల్లలను అక్రమ రవాణాకు గురి చేస్తుందని హెచ్చరించారు. పేదరికం విద్య లేకపోవడం అవగాహన కలిగి ఉండకపోవడం బాల కార్మికత వైకల్యం ఉన్న వ్యక్తులు అసురక్షిత వలసలు లేదా ఆధునిక బానిసత్వం ఈ విధంగా వివిధ రూపాలలో అక్రమ రవాణా దారులు తమ ప్రయోజనాల కోసం వినియోగించుకుంటారని తెలిపారు ప్రపంచవ్యాప్తంగా అక్రమ రవాణా బాధితుల్లో మహిళలు మరియు బాలికలు 71 శాతం మంది ఉన్నారని



వీరిలో 99 శాతం మంది లైంగిక దోపిడి కోసం అక్రమ రవాణా చేయబడ్డారని విచారం వ్యక్తం చేశారు. మనదేశంలో ఏటా మహిళలు లైంగిక అక్రమ రవాణాకు గురవుతున్నారని వారిలో 40% మంది యుక్త వయస్కులు మరియు పిల్లలు అని వారిలో కొందరు 9 సంవత్సరాల లోపు ఉన్న బాలికలు అన్న విషయాన్ని గుర్తు చేశారు,కావున మానవ అక్రమ రవాణా దారుల పట్ల అప్రమత్తంగా వ్యవహరించాలని ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే చైల్డ్ లైన్ 1098 లేదా పోలీస్ డైల్ 100 లేదా జాతీయ లైంగిక అక్రమ రవాణా 18004198588 అను నెంబర్కు ఫోన్ చేసి తెలిపి సహాయం పొందాలని కోరారు. పదవ తరగతి విద్యార్థులు ఎటువంటి ఒత్తిడి లేకుండా చక్కగా చదువుకొని మంచి ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు మండలానికి మంచి పేరు తేవాలని సమాజంలో మంచి వ్యక్తులుగా ఎదగాలని ఆకాంక్షించారు,మరో అతిధి పోలీస్ భరోసా కేంద్రం ఎస్ ఐ షాహినా మాట్లాడుతూ భరోసా కేంద్రం ద్వారా నిరంతరం బాలికలకు మహిళలకు పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు లైంగిక నేరాల పట్ల బాల్యవివాహాలు బాల కార్మిక వ్యవస్థ మంచి స్పర్శ చెడు స్పర్శ గృహహింస తదితర అంశాలపై అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు,పిల్లలు మహిళలు సురక్షితంగా ఉండడానికి అత్యవసర సమయాలలో ఉపయోగించాల్సిన టోల్ ఫ్రీ నంబర్ ల గురించి పని ప్రదేశాలలో పాఠశాలలో ఇతర ప్రదేశాలలో ఎటువంటి వేధింపులకు గురికాకుండా షీ టీం ద్వారా నిరంతరం నిఘా ఏర్పాటు చేస్తున్నామని వారి రక్షణ కొరకు డయల్ 100 మరియు 112 నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. అలాగే బాల బాలికలు అంతర్జాలంలో లైంగిక వేధింపులకు గురికాకుండా అలాగే ఎటువంటి అపరిచిత వ్యక్తులను ఆన్లైన్లో నమ్మకుండా ఉండాలని సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని డిజిటల్ అరెస్టు లాంటివి ఏమీ ఉండవని ఏదైనా సహాయం అవసరమైతే 1930 కి ఫోన్ చేసి తెలపాలన్నారు

స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ కె సుజాత మాట్లాడుతూ గత ఎనిమిది సంవత్సరాలుగా పోలీస్ శాఖ వారి సహాయ సహకారాలతో సురక్షిత గ్రామ కార్యక్రమం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తూ మానవ అక్రమ రవాణా పై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా మూడు బాల్య వివాహాలు జరిగితే అందులో ఒక బాలిక భారతదేశనికి చెందినదిగా ఉన్నారని భారత దేశవ్యాప్తంగా 223 మిలియన్ల బాల్య వధువులు ఉన్నారని వారిలో 102 మిలియన్ల మంది 15 ఏళ్ల నిండకముందే వివాహం చేసుకుంటున్నారని తద్వారా బాలికలు అనేక రకాలైనటువంటి మానసిక శారీరక ఆర్థిక సామాజిక ఒత్తిడిలకు గురవుతున్నారని గృహహింస లైంగిక హింస పెరిగిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. . అక్రమ రవాణా చేసిన వారిలో కేవలం ఒక శాతం మంది మాత్రమే రక్షించబడుతున్నారని 99 శాతం మంది అసలు ఏమైపోతున్నారు తెలియకుండా ఉండే పరిస్థితుల్లో ఉన్నామని అన్నారు. సురక్షిత గ్రామ కార్యక్రమం ద్వారా ప్రతి విద్యార్థికి మానవ అక్రమ రవాణా పై అవగాహన కొరకు కామిక్ పుస్తకాలను అందిస్తూ వారి కుటుంబాలలో కూడా ఈ విషయం పట్ల చర్చ జరిగే విధంగా ప్రోత్సహిస్తున్నామని తెలిపారు.

. ఈ కార్యక్రమంలో స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ కే సుజాత, భరోసా కేంద్రం ఎస్ఐ షాహినా, కోఆర్డినేటర్ రాజకుమారి, టీం సభ్యులు సునీత, షీ టీం కానిస్టేబుల్స్ రుక్మిణి , కిరణ్ , పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీలత, బోనకల్ పోలీస్ స్టేషన్ బ్లూ కోల్డ్ కానిస్టేబుల్స్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూం ఇండ్లు లబ్దిదారులకు కేటాయించేలా

- **సెప్టెంబరు నాటికల్లా పనులన్నీ పూర్తి**
- **వారం రోజుల్లో కర్మన్ ఘాట్ లో నిర్మించిన 80- 2బిహెచ్ కె ఇండ్ల కేటాయింపు**
- **హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరక్టర్ శ్రీ వి. పి.గౌతం**
- **డబుల్ బెడ్ రూం కాలనీల్లో విస్తృతంగా పర్యటన**
- **అధికారులకు స్పష్టమైన ఆదేశాలు**

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి డిడి9వార్త(జనవరి17)...**

హైదరాబాద్,గురువారం నాడు ఔటర్ రింగ్ రోడ్ సమీపంలోని పలు ప్రాంతాల్లో నిర్మాణం లో ఉన్న డబల్ బెడ్ రూమ్ ఇండ్లను త్వరితగతిన పూర్తి చేయాలని హౌసింగ్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వి. పి గౌతమ్ ఆదేశించారు.ఈ కాలనీల్లో మౌలిక సదుపాయాలతో పాటు,పాఠశాల, వైద్య సదుపాయాలతో పాటు పార్కుల వంటివి కూడా ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. ఈ కాలనీల్లోని వారు జీవనప్రమాణాలతో నివసించేందుకు వీలుగా అవసరమైన అన్ని రకాలుగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. గురవారం నాడు జి హెచ్ ఎం సి పరిధిలోని పేదల కోసం రంగారెడ్డి జిల్లాలోని వివిధ ప్రాంతాల్లో నిర్మిస్తున్న ఇండ్ల పనులను గురువారం నాడు అధికారుల తో కలిసి పరిశీలించారు. కర్మన్ ఘాట్ నందనవనం కాలనీ, మల్లాపూర్, కుర్మలగూడ, బాట సింగారం, అబ్దుల్లాపూర్ మెట్ తదితర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. ఆయా ప్రాజెక్ట్ ల లోని మౌలిక వసతుల కల్పన పనులను, ఇండ్ల నిర్మాణాలను సమాంతరంగా చేపట్టాలని, వచ్చే రెండు నెలల కాలం లో లబ్దిదారులకు కేటాయించే లా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తొలుతకర్మన్ ఘాట్ నందనవనం కాలనీలో పునరావాసం లో భాగంగా నిర్మించిన 2 బి హె చ్ కె 80 (2 బ్లాక్ లను ) ఫ్లాట్స్ ను ఎం డి పరిశీలించారు. దాదాపు పూర్తి అయిన వీటిని వారం రోజుల్లో లాటరీ ద్వారా పారదర్శకంగా లబ్ధిదారులకు అంద చేయాలని స్థానిక రెవెన్యూ అధికారులకు సూచించారు. మౌలిక సదుపాయల పనులు వెంటనే పూర్తి చేయాలని ఇంజనీ





రింగ్ విభాగానికి, కాంట్రాక్టర్లకు స్పష్టం చేశారు.అటు తర్వాత మల్లాపూర్ లో నిర్మాణం లో ఉన్న 17 బ్లాక్ లలో పనులను సమీక్షించారు.ఈ ప్రాజెక్ట్ లో ని భూములు కబ్జా కాకుండా చర్యలు చేపట్టాలని, హైడ్రా అధికారులను సహాయం కూడా తీసుకోవాలని స్థానిక తహాశీల్దార్ ని ఆదేశించారు.ఇక్కడి ప్రాజెక్టు సైట్ ఆఫీసులో పనుల తీరుపై నిశితంగా సమీక్ష జరిపి, కాలనీకి వీలైనంత త్వరగా మంచినీటి, విద్యుత్ కనెక్షన్లను మంజూరు చేయించుకోవాలని సూచించారు. సెప్టెంబరు నాటికల్లా అన్ని పనులు పూర్తి కావాల్సిందే అని స్పష్టం చేస్తూ, అందుకు తగ్గట్లుగా పనులన్నిటినీ ప్రణాళిక బద్దంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మహేశ్వరం నియోజకవర్గం కుర్మల్ గూడలో లో పూర్తి కావస్తున్న 1536 ఫ్లాట్స్ పనులను పరిశీలించి, విద్యుత్, మంచి నీరు, డ్రైనేజీ, రోడ్ల పనులును మార్చి నాటికల్లా పూర్తి చేయాలన్నారు. అటు తరువాత బాట సింగారం లో ని 20 బ్లాక్ ల నిర్మాణాలను చూసి పనులను వేగవంతంగా చేయాలని,పాఠశాల, హెల్త్ సెంటర్, నిత్యావసర దుకాణాలు, మొదలైన వి కూడా నిర్మించాలని కాంట్రాక్టరకు, వీటిపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని అధికారులన ఎండి శ్రీ గౌతం ఆదేశించారు.సమీపంలోని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణపు పనులను కూడా ఆయన తనిఖీ చేసి, లబ్ధిదారులతో అడిగి తెలుసుకున్నారు.అక్కడి నుంచి అబ్దుల్లాపూర్ మెట్ లో ఇప్పటికే పూర్తి అయిపోయి లబ్ధిదారులు నివాసముంటున్న 2 బి హె కె కాలనీ ని సందర్శించి స్థానికుల నుంచి పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు.ఈ కాలనీలో ఇండ్లు కేటాయించిన లబ్దిదారుల్లో అనేక మంది పలుకారాణాలు చూపుతూ ఇక్కడ నివాసం ఉండటం లేదన్న విషయాన్ని గమనించి, ఇక్కడ కేటాయించిన ఇండ్లలో లబ్ధిదారులు నివాసముండాలని లేనిచో తగ చర్యలు తీసుకుంటామని ఎండి అన్నారు. తాము నిత్యావసరాల కోసం చాలా దూరం వెళ్లాల్సి వస్తున్నదనీ, అంతే కాకుండా బస్టాప్ లేక పోవడం తో చాలా దూరం నుంచి రాకపోకలు సాగించాల్సి వస్తున్నదని స్థానికులు ఎండి దృష్టికి తీసుకుని వచ్చారు. దీనిపై స్పందించిన ఆయన ఈ కాలనీలోని వారి కోసం రెండు కిరాణా షాపులను తెరిపించే ఏర్పాట్లు చేస్తామని, ఆర్టీసీ ఉన్నతాధికారులతో బస్టాప్ విషయంలో మాట్లాడతామని హామీ ఇచ్చారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన ఈ పర్యటనలో హౌసింగ్ కార్పొరేషన్ ఉన్నతాధికారులు శ్రీ ఎం. చైతన్య కుమార్,శ్రీ పి.బలరాం,శ్రీ జి. విజయకుమార్,రంగారెడ్డి జిల్లా ప్రాజెక్టు డైరక్టర్ డి. చాంప్లానాయక్ జిహెచ్ఎంసి అధికారులు శ్రీ పి.వి. రవీందర ్తోపాటు ఆయా మండలాల తహాశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు...

# ఇంటిగ్రేటెడ్ స్కూల్ వైపు నుంచే బైపాస్ రోడ్ నిర్మాణం చేపట్టాలి

- **సానుకూలంగా స్పందించిన కలెక్టర్ అనుదీప్**



**బోనకల్,జనవరి22,(డీడీ9 వార్త):**
మండల పరిధిలోని గోవిందాపురం(ఎల్)గ్రామంలో ప్రజల సౌకర్యార్థం బైపాస్ ద్వారా రోడ్ నిర్మాణం చేపట్టాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని గోవిందాపురం ఎల్ గ్రామ సర్పంచ్ మందా కరుణ,ఉప సర్పంచ్ కారంగుల చంద్రయ్య, మాజీ సొసైటీ అధ్యక్షులు మాధినేని వీరభద్రరావు సీపీఐ(ఎం) బృందంతో కలిసి గురువారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.

రావినూతల గ్రామం నుండి పొద్దుటూరు వరకు మంజూరైన ఆర్ అండ్ బి రోడ్డు నిర్మాణం వల్ల గోవిందాపురం(ఎల్) గ్రామంలోని ఇండ్లు, ప్రహరీ గోడలకు నష్టం జరుగుతుందని గోవిందాపురం(ఎల్) నుండి ఇంటిగ్రేటెడ్ స్కూలు మీదుగా లక్ష్మీపురం వరకు బైపాస్ మార్గం ద్వారా రోడ్డు వేయాలని ఆ వినతి పత్రంలో కలెక్టర్ ను కోరారు. ఈ రోడ్డు ప్రస్తుతం గోవిందాపురం గ్రామం మధ్యగా వెళ్తుండటంవల్ల మా గ్రామంలోని అనేక ఇండ్లు, ప్రహరీ గోడలు, వ్యక్తిగత స్థలాలు, గ్రామ పంచాయతీ కార్యాలయం, ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు తీవ్రంగా నష్టం జరుగుతుందని ఆ వినతిపత్రంలో పేర్కొన్నారు.ఈ రోడ్డు నిర్మాణం కొనసాగితే గ్రామస్తుల నివాసాలకు, ఆస్తులకు భారీ నష్టం కలగడమే కాకుండా, ప్రజల భద్రతకూ కూడా ప్రమాదం ఏర్పడే అవకాశం ఉందని ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, ప్రజల ఆస్తులకు నష్టం కలగకుండా ఉండేందుకు శాశ్వత పరిష్కారంగా, గోవిందాపురం ఎల్ గ్రామం నుంచి ఇంటిగ్రేటెడ్ స్కూలు మీదుగా లక్ష్మీపురం వరకు బైపాస్ మార్గం ద్వారా ఆర్ అండ్ బి రోడ్డును కలపవలసిందిగా ఆ వినతి పత్రంలో కోరారు. అదేవిధంగా గ్రామంలోని పలు సమస్యలపై జిల్లా కలెక్టర్ కు వివరించారు. గోవిందాపురం ఎల్ గ్రామానికి గతంలో ఉన్న బస్సు సౌకర్యాన్ని పునరుద్ధరించాలని కలెక్టర్ ను కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ సానుకూలంగా స్పందించినట్లు మందా కరుణ తెలిపారు. తక్షణమే బోనకల్ తహసీల్దార్ ని పరిశీలించి తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలోలక్ష్మీపురం సొసైటీ మాజీ అధ్యక్షులు మాదినేని వీరభద్రరావు . వినతి పత్రం అందించిన వారిలో ఆ గ్రామ సీపీఐ(ఎం) నాయకులు తమ్మారపు లక్ష్మణ్ రావు, నల్లమోతు నాగేశ్వరరావు, వల్లంకొండ సురేష్, గోళ్ళ వెంకటేష్ తదితరులు ఉన్నారు.

# పత్రికలపై బురద జల్లడం మానాలి రాజ్యాంగ హక్కులపై దాడులకు హెచ్చరిక

**మంగపేట,జనవరి22డీడీ9వార్త**
తప్పుడు పనులకు పాల్పడే వ్యక్తుల అవినీతి, అక్రమాలను వెలుగులోకి తెస్తూ వాస్తవాధారిత వార్తలు ప్రచురిస్తే పాత్రికేయులపై, పత్రికా యాజమాన్యంపై బురద జల్లడం సరికాదని జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ గురువారం ఒక ప్రకటనలో హెచ్చరించారు. నిర్భయంగా, నికార్సైన వార్తలు రాస్తున్న పాత్రికేయులపై కొందరు అధికార పార్టీ అండతో తప్పుడు ఆరోపణలు చేస్తూ బెదిరింపులకు దిగుతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1)(a) ప్రకారం ప్రతి పౌరుడికి భావ ప్రకటన స్వేచ్ఛ హక్కు ఉందని, కానీ అధికార అహంకారంతో కొందరు ఆ మౌలిక హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వానికి - ప్రజలకు మధ్య వారధిగా నిలిచి నిత్యం వాస్తవాలను ప్రజల ముందుకు తీసుకొచ్చే పాత్రికేయులపైనే తప్పుడు ప్రకటనలు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని ఆయన పేర్కొన్నారు. ఇలాంటి చర్యలు కొనసాగితే ప్రజాస్వామ్య వ్యవస్థకే ముప్పుగా మారుతాయని హెచ్చరించారు. ఈ వ్యవహారంపై సంబంధిత అధికారులు తక్షణమే చొరవ తీసుకుని బోర్ నరసాపురం సెంటర్‌పై సమగ్ర విచారణ జరపాలని, తప్పు చేసిన వారు ఎవ్వరైనా వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే అన్యాయంగా అమ్ముకున్న ధాన్యానికి సంబంధించిన మొత్తాన్ని పూర్తిగా రికవరీ చేసి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.





# తప్పుడు వార్తలు సరికాదు...

- **నిన్నటి రోజు పత్రికలో మాక్స్ సెంటర్ లో అవకతవకలు అనే శీర్షిక పైన విచారణ జరపాలి అని కోరిన..**
- **మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి..**

**మంగపేట, జనవరి 22డీడీ9 వార్త**
జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్న సూచనల మేరకు మంగపేట మండల యస్ ఐ కి మండల ఆగ్రికల్చర్ ఆఫీసర్ నీ విచారణ జరపాల్సింది కోరిన మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మైల జయరామ్ రెడ్డి ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...

నిన్నటి రోజున కొన్ని పత్రికలలో బోర్ నర్సాపురం గ్రామ మాక్స్ సెంటర్ ను మైల మమతా రెడ్డి జయరామ్ రెడ్డి ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా 40 లక్షల రూపాయలు అంటే సుమారుగా ఐదు లారీ ల ధాన్యం ను అక్రమంగా ట్రగ్ షిట్ రాసి అవకతవకలు చేశారు అనే శీర్షిక తో వచ్చిన కథనం పైన అధికారులచే విచారణ జరిపి తప్పుడు వార్తలు రాసిన ఆ యొక్క పత్రిక యాజమాన్యం పైన తగు చర్యలు తీసుకోవాలి అని మంగపేట యస్ ఐకి అదేవిధంగా అగ్రికల్చర్ ఆఫీసర్ కి పిర్యాదు చేసిన మంగపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు జయరామ్ రెడ్డి ఈ కార్యక్రమం లో.. రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ డైరెక్టర్ గుమ్మడి సోమయ్య, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ కర్రీ నాగేంద్రబాబు, జిల్లా ప్రచార కార్యదర్శి కోడం బాలకృష్ణ, సీనియర్ నాయకులు గంగినేని శేషగిరి తదితరులు పాల్గొన్నారు...

# భద్రాచలం సబ్ రిజిస్ట్రార్ షేక్ ఖదీర్ అరెస్ట్

**భద్రాచలం, జనవరి 22 డిడి9 వార్త**
భద్రాచలం ఇంచార్జి సబ్ రిజిస్ట్రార్ షేక్ ఖదీర్‌ను అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) అధికారులు గురువారం అరెస్ట్ చేశారు. గతంలో ఆయన బూర్గంపాడు మండలంలో సబ్ రిజిస్ట్రార్‌గా పనిచేసిన కాలంలో భారీగా అవినీతి అక్రమాలకు పాల్పడినట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఈ చర్యలు తీసుకున్నారు.




**లోతైన విచారణ.. పక్కా ఆధారాలతో**

ఏసీబీ డీఎస్పీ వై. రమేష్ ఆధ్వర్యంలో అధికారులు భద్రాచలం సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. బూర్గంపాడులో పనిచేసిన సమయంలో ఖదీర్ అధికార దుర్వినియోగానికి పాల్పడి, అక్రమంగా ఆర్థిక ప్రయోజనాలు పొందినట్లు ఏసీబీ ప్రాథమిక విచారణలో తేలింది. కార్యాలయంలోని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించిన అనంతరం, అవినీతి జరిగినట్లు నిర్ధారించుకున్న అధికారులు ఆయన్ని అదుపులోకి తీసుకున్నారు.

**కోర్టులో హాజరుపరుస్తాం - డీఎస్పీ వై. రమేష్**

అరెస్టు అనంతరం డీఎస్పీ రమేష్ మాట్లాడుతూ, ఖదీర్‌ను న్యాయస్థానంలో హాజరుపరచనున్నట్లు తెలిపారు. ప్రభుత్వ అధికారులు ఎవరైనా చట్టబద్ధంగా చేయాల్సిన పనుల కోసం లంచం డిమాండ్ చేస్తే వెనుకాడకుండా ఫిర్యాదు చేయాలని ఆయన ప్రజలకు సూచించారు.

**అవినీతిపై ఫిర్యాదు చేయండి**

ప్రభుత్వ అధికారులు లంచం అడిగితే వెంటనే ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064లేదా 9154388981 నెంబర్లకు సమాచారం అందించాలని అధికారులు కోరారు.



# భద్రాద్రి సాయిబాబా ఆలయంకు భారీ విరాళం అందజేసిన ఎన్నారై దంపతులు

- **శాశ్వత అన్నదానంకు రూ.6,20,000 అందజేసిన వడ్లమూడి వినయ్, సింధులు**

**భద్రాచలం, జనవరి 22 ( డిడి9 వార్త )**
భద్రాచలంలోని శ్రీ షిర్డిసాయిబాబా ఆలయంలో శాశ్వత నిత్యన్నదాన పథకంకు రూ.6,20,000 లక్షలను అమెరికాలో స్థిరపడ్డ వడ్లమూడి వినయ్‌కుమార్, పొట్లూరి సింధులు అందజేశారు. వీరి కుటుంబ సభ్యులు పొట్లూరి వెంకటేశ్వర ప్రసాద్ సైతం గతంలో రూ.11 లక్షలను శాశ్వత నిత్యన్నదాన పథకంకు అందజేశారు. వీరు అందజేసిన నగదును బ్యాంకులో జమ చేసి దానిపై వచ్చే వడ్డీతో నిత్యన్నదానంకు ఉపయోగిస్తున్నట్లు ఆలయ చైర్మన్ కొమ్మనాపల్లి ఆదినారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన కార్యదర్శి అబ్బినేని శ్రీనివాసరావు కోశాధికారి గొర్ల వెంకటేశ్వరరావు మరియు ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# ఎదురెదురుగా ద్విచక్ర వాహనాలు డీ..

- **ముగ్గురికి తీవ్ర గాయాలు..**

**జనవరి 22 డిడి9వార్త**
**వెంకటాపురం.**
వెంకటాపురం మండల కేంద్ర శివారులోని మరికాల రోడ్డు విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో గురువారం రాత్రి ఎదురెదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొన్న ఘటనలో ముగ్గురు యువకులు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల సమాచార ప్రకారం.. వెంకటాపురం నుండి బెస్త గూడెం మిర్చి తోటవద్దకు వెళుతున్న చతిస్గడ్ కూలీల వాహనం, కొండాపురం చెందిన ద్విచక్ర వాహనాలు ఢీకొన్నాయి.. ఈ ఘటనలో కొండాపురానికి చెందిన భీమయ్యకు కాలు విరిగినది. మిగతా ఇద్దరు యువకులు కూడా తీవ్రంగా గాయపడ్డారు. స్థానికుల సమాచారం మేరకు 108 అంబులెన్సులో గాయపడిన వారిని వెంకటాపురం ప్రభుత్వ వైద్యశాలకు తరలించి ప్రాథమిక చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం ఏటూర్ నాగారం, ములుగు కు తరలించినట్లు వైద్యులు తెలిపారు. ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

